Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 308 | హైదరాబాద్ | శుక్రవారం, 25 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



## జిన్‌పింగ్‌కు ట్రంప్ ఘన స్వాగతం

- అమెరికా ఆండ్రూస్ విమానాశ్రయానికి చేరుకున్న చైనా అధ్యక్షుడు, సతీమణి
- బీ1 యుద్ధ విమానం శబ్దానికి కలవపాటుకు గురైన అమెరికా అధ్యక్షుడు
- వైట్‌హౌస్‌లో విందు, అనంతరం ద్వైపాక్షిక చర్చలు
- తైవాన్, రష్యాచమురు, సుంకాలపై చర్చలుండే అవకాశం

వాషింగ్టన్, సెప్టెంబర్ 24: చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్(జష్ట్రఅఅవంవ గ్రాతీవంఅఎవత్ శఱ జీఱఅజూఱఅష్ట్ర) సతీ సమేతంగా గురువారం ఉదయం అమెరికాకు చేరుకున్నారు. మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు విచ్చేసిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఆయన సతీమణి పెంగ్ లియువాన్లకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్(ఖూ గ్రాతీవంఅఎవత్ ణశీఱుశ్రీఎ ఎతీబఎజూ), ప్రథమ మహిళ మెలానియా ట్రంప్‌లు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికేందుకు ట్రంప్ ప్రొటోకాల్‌ను సైతం పక్కన పెట్టడం -2లో



## మాది ఎప్పటికీ సేవా మార్గమే

- బీజేపీ పాలనకు, విలువలకు మూలస్తంభం సేవ
- దేశ నిర్మాణం, దేశాభివృద్ధిపైనే బీజేపీ దృష్టి
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- 'సేవా సంకల్ప యాత్ర'లో పాల్గొన్నవారితో సంభాషణ
- 'వికసిత్ భారత్' సంకల్పంతో యువత మమేకం కావాలని పిలుపు

దేవాస్: సేవ అనేది బీజేపీ పాలనకు, విలువలకు మూలస్తంభమని ప్రధాని మోదీ చెప్పారు. తాము ఎంత రాజకీయ అధికారాన్ని పొందినప్పటికీ సేవా మార్గం నుంచి ఎన్నటికీ వైదొలగబోమని స్పష్టం చేశారు. రాజకీయాలు, ఎన్నికల కంటే దేశ నిర్మాణం, దేశాభివృద్ధిపైనే తమ పార్టీ అధికంగా దృష్టి సారిస్తోందని పునరుద్ఘాటించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పాన్ని సాకారం చేసుకోవడంలో -2వ పేజీలో

## 22ఏలో ఉన్నా.. రిజిస్ట్రేషన్

### జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులున్న ఆస్తులకు అవకాశం

దశాబ్దాలుగా పీటముడిలా ఉన్న నిషేధిత జాబితా చిక్కుముడి వీడింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా కాలం నుంచి 22 ఏ జాబితాలో కొనసాగుతున్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్లకు శాశ్వత విముక్తి కల్పిస్తూ ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 16న శాసనసభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, వివేక్‌లు సమావేశమై చర్చించారు. అనంతరం ప్రభుత్వం 22ఏ పరిష్కారాలపై కీలక నిర్ణయం వెల్లడించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

- ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- తక్షణ రిజిస్ట్రేషన్లకు రెవెన్యూ శాఖ ఉత్తర్వులు
- సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీలు... జీవోలు 118, 76 తర్వాత మరో కీలక నిర్ణయం
- ఆస్తులున్నా ఏళ్లుగా క్రయవిక్రయాలు చేసుకోలేక ఇబ్బంది పడుతున్న వారికి ఊరట




హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత 22ఏ జాబితాలో ఉన్న భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏళ్లుగా చేతిలో ఉన్న ఆస్తులను విక్రయించుకోలేక, కొనుగోలు చేసిన ఆస్తులను తమ పేర్లపై బదిలీ చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికి ఊరట కల్పించేలా రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 22ఏ జాబితాలో భూమి ఉన్న ప్పటికీ సంబంధిత ప్రభుత్వ సంస్థల నుంచి చట్టబద్ధమైన లేఅవుట్, భవన నిర్మాణం, అపార్ట్‌మెంట్ అనుమతులు పొందిన ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, ఫ్లాట్లను నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మార్గం సుగమం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన హామీ మేరకు 22ఏ సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో -2వ పేజీలో



## నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

- దానంపై సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు : హరీశ్‌రావు
- పరువు నష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరు

హైదరాబాద్, సెప్టెంబరు 24: పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వాళ్లు బురదలో ఉండి.. ఆ బురదను తమకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తాను క్షుద్రపూజలు చేయిస్తున్నానని ఆరోపించిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేసిన హరీశ్‌రావు.. ఈ కేసు విచారణకు గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 30న తన స్టేట్‌మెంట్‌ను నమోదు చేస్తామని కోర్టు చెప్పిందన్నారు. ఎమ్మెల్యే -2వ పేజీలో

## సీన్నాలకు రికార్డు ధర

### క్వింటాల్‌కు రూ.2,950 పలుకుతున్న రేటు

- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ముందస్తు వరి కోతలు
- పొలాల వద్దే పచ్చిగా ఉన్నప్పటికీ కొంటున్న వ్యాపారులు
- పక్క జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు తరలుతున్న ధాన్యం
- పెరిగిన బియ్యం ధ రలు.. 3 నెలల్లో రూ.10-13 పెంపు

హైదరాబాద్, సెప్టెంబరు 24: ఖరీఫ్ సీజన్ వరి పంట చేతికొస్తున్న క్రమంలో సన్న ధాన్యానికి డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. తేమ శాతం ఎక్కువగా ఉన్న పచ్చి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,950 వరకు రికార్డు ధర పలుకుతోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం భవానీపేట్, వర్ని మండలం నెహ్రూనగర్ గ్రామాల్లో వరి కోతలు ఇప్పటికే ప్రారంభం కాగా.. బీపీటీ ధాన్యానికి అత్యధిక ధర పలకడం విశేషం. నిజామాబాద్ జిల్లా నుంచి నల్లగొండ, వరంగల్, హైదరాబాద్, మహబూబ్‌నగర్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడా ధాన్యం తరలుతోంది. దీంతో రైతులకు అధిక ధర గిట్టుబాటవుతోంది. ఇటు రాష్ట్రంలో బియ్యం ధరలు కూడా పెరిగాయి. గత 3 నెలల కాలంలో కిలోకు క్రమంగా రూ.10-13 వరకు పెరిగాయి. సన్న బియ్యంలో టాప్ క్వాలిటీ బియ్యం ప్రస్తుతం కేజీ రూ.73-75 వరకు చేరింది. ఇక ధాన్యానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర సాధారణ రకాలైతే క్వింటాల్‌కు -2వ పేజీలో



## దానంపై అనర్హత వేటు సబబే

### తొలి విచారణలోనే నాగేందర్ పిటిషన్ డిస్మిస్

- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు



దిల్లీ: భారాస నుంచి 2023లో శాసనసభ్యుడిగా గెలిచి 2024లో కాంగ్రెస్ పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఈనెల 18న వెలువరించిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థిం చింది. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. రాజ్యాంగం పదో షెడ్యూల్‌లోని పేరా 2(1)(ఎ) రెడ్ విత్ ఆర్టికల్ 191(2)కింద తనపై అనర్హత వేటు వేయడాన్ని సవాల్ చేస్తూ దానం దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, -2వ పేజీలో



## ఐబొమ్మ రవికి ఊరట

హైదరాబాద్: సంచలనం సృష్టించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' కేసులో నిర్వాహకుడు రవికి నాంపల్లి కోర్టులో ఒకేసారి సంతోషం,షాక్ తగిలినట్లైంది. పోలీసులు సీజ్ చేసిన బ్యాంకు ఖాతాలను రోజువారీ లావాదేవీల కోసం ఉపయోగిం చుకోవచ్చని న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆ ఖాతాల్లో ఉన్న సుమారు రూ.3 కోట్ల నగదును అన్‌ఫ్రీజ్ చేయడానికి మాత్రం కోర్టు నిరాకరించింది. తన బ్యాంకు ఖాతాలన్నీ సీజ్ కావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని, కుటుంబాన్ని కూడా పోషించలేకపోతున్నానని -2వ పేజీలో

## ఉత్తర తెలంగాణను ఆదుకున్న వాయుగుండం



- అత్యధికంగా మధిర, భూపాలపల్లిలో 13 సెం.మీ. నమోదు
- నేడూ పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం
- 9 జిల్లాలకు ఆకస్మిక వరద ముప్పు ఉందని ఐఎండీ హెచ్చరిక

హైదరాబాద్, సూర్యాపేట, వరంగల్: తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర-ఒడిశాల తీర ప్రాంతం కళింగపట్నానికి నైరుతి దిశలో బుధవారం అర్ధరాత్రి తీరం దాటింది. గురువారం సాయంత్రం నాటికి క్రమంగా బలహీనపడుతూ వస్తోంది. ఈ ప్రభావంతో రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉత్తర తెలంగాణలోని 9 జిల్లాలకు ఆకస్మిక వరద ముప్పు పొంచి ఉందని -2వ పేజీలో

# ఉత్తర తెలంగాణను ఆదుకున్న వాయుగుండం

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణశాఖ హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో 25 జిల్లాల్లో భారీ వర్షం కురవగా.. 8 జిల్లాల్లో తేలికపాటి వాన పడింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు అత్యధికంగా ఖమ్మం జిల్లా మధిర, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లిలలో 13 సెం.మీ. చొప్పున కురిసింది. హనుమకొండ జిల్లా ఆత్మకూరులో 11, ఖమ్మం జిల్లా బోనకల్లు, కూసుమంచి, ఆసిఫాబాద్ జిల్లా జైనూరు, సిరిసిల్ల జిల్లా చందుర్తిలలో 11, సూర్యాపేట జిల్లా నూతన్‌కల్, ఖమ్మం అర్బన్, జనగామ జిల్లా జఫర్‌గఢ్, కరీంనగర్ జిల్లా శంకరపట్నం, హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లలో 10 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది. మంచిర్యాల, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, సిద్దిపేట, పెద్దపల్లి, కొత్తగూడెం, సిరిసిల్ల, వనపర్తి, నల్గొండ, ములుగు, భువనగిరి, నిజామాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ పలు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. శుక్రవారం కూడా ఉత్తర తెలంగాణతోపాటు పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ సూచించింది. ఎక్కువగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో కురిసే అవకాశాలు ఉండగా మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరుగా కురవనున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల వారు వరద ముప్పుపై అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరించింది. శుక్రవారం వరకు వరద ప్రభావం ఉండొచ్చని అంచనా వేసింది.

**సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో వరి పొల్లాలోంచి ప్రవహిస్తున్న వరద**

వర్షాభావ పరిస్థితులతో మొన్నటి దాకా పంటలు చేతికందుతాయా అనే ఆందోళనతో ఉన్న రైతులు ప్రస్తుత కొంత ఊరట చెందుతున్నారు. భారీ వర్షాలతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. కొన్నిచోట్ల చెరువులు అలుగు పోస్తున్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద వర్షంగా అన్నదాతలు చెబుతున్నారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ(టీజీడీపీఎస్) వివరాల ప్రకారం.. జూన్ నుంచి సెప్టెంబరు 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా 60 రోజులపాటు వాన పడింది. మొత్తం 116 రోజుల్లో 714.1 మి.మీ. సాధారణ వర్షపాతానికి గాను 601.6 మి.మీ. నమోదైంది. 17 జిల్లాల్లో వర్షపాతం సాధారణ స్థితిలో ఉండగా 16 జిల్లాలో లోటు కొనసాగుతోంది. ప్రస్తుత వానలతో ఆ జిల్లాల్లో లోటు తీరుతుందని కర్షకులు భావిస్తున్నారు.

ఇందులో వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట జిల్లాల్లో గత 24 గంటల్లో 6 నుంచి 8 సెం.మీ., జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, వనపర్తి జిల్లాల్లో 4 నుంచి 5 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మొత్తం 30 మండలాల్లో 9 నుంచి 12 సెం.మీ. వర్షం కురిసింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లోని చాలా చెరువులు, కుంటలు 50 నుంచి 75% నిండాయి. భద్రాద్రి జిల్లాలోని కిన్నెరసానికి వరద ప్రవాహం వస్తోంది. దుమ్ముగూడెం మండలంలోని చినగుబ్బలమంగి ప్రాజెక్టు అలుగు పోస్తోంది. సూర్యాపేట జిల్లాలో 100 చెరువులు, ఖమ్మం జిల్లాలో 58 చెరువులు, కుంటలు అలుగు పోస్తున్నాయి.

**కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో అలుగుపోస్తున్న చినగుబ్బలమంగి ప్రాజెక్టు**

భద్రాచలం, చర్ల, న్యూస్‌టుడే: భద్రాచలం వద్ద గోదావరి వరద క్రమంగా పెరుగుతోంది. గురువారం సాయంత్రం 5 గంటలకు 16.8 అడుగులకు చేరింది. తీర ప్రాంతంలో వర్షపాతం నమోదవుతుండటంతో ఇంకా కొంత వరద పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. భద్రాద్రి జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులోనూ క్రమేపీ వరద పెరుగుతోంది. జలాశయంలో గురువారం 13 గేట్లు ఎత్తి ఉంచి 17,732 క్యూసెక్కుల మేర దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు.

### తుంగభద్ర నుంచి సుంకేసులకు ప్రవాహం

శాంతినగర్, న్యూస్‌టుడే: తుంగభద్ర నదిలో గురువారం 18,845 క్యూసెక్కుల ప్రవాహం దిగువకు వస్తున్నట్లు కర్ణాటక అధికారులు తెలిపారు. ఆ రాష్ట్రం రాయచూర్ జిల్లా మాన్వి తాలూకాలోని ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద 9.6 అడుగుల ఎత్తులో నీటి ప్రవాహం దిగువకు వెళ్తోందని, ఇది మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రధాన కాలువకు 8 అడుగుల ఎత్తులో నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ వరద శుక్రవారం ఉదయానికి సుంకేసుల బ్యారేజీలోకి చేరుతుందని అన్నారు.

### కుమురం భీం ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తివేత

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షంతో కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని వట్టివాగు, కుమురంభీం ప్రాజెక్టుల్లోకి గురువారం వరద నీరు చేరింది. అధికారులు ప్రాజెక్టుల రెండేసి గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. వట్టివాగు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 239.500 మీటర్లు కాగా 239.350 మీటర్లకు చేరింది. 1,500 క్యూసెక్కుల వరద చేరడంతో రెండు గేట్లు ఎత్తి 1,083 క్యూసెక్కులు దిగువకు వదిలారు. కుమురంభీం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 243 మీటర్లు కాగా 238.40 మీటర్లకు చేరింది. 5,139 క్యూసెక్కుల వరద చేరగా.. రెండు గేట్లు ఎత్తి 1,362 క్యూసెక్కులు వదిలారు.

# మాది ఎప్పటికీ సేవా మార్గమే

(మొదటి పేజీ తరువాయి)

యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని వాద్‌నగర్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి వరకు జరుగుతున్న 'సేవా సంకల్ప యాత్ర'లో పాల్గొన్నవారితో ప్రధాని మోదీ గురువారం వర్చువల్‌గా సంభాషించారు. రాజకీయాలు, ఎన్నికలు, పరిపాలనకు వాటి స్థానం వాటికి ఉందన్నారు. కానీ, దేశాన్ని అభివృద్ధి చేయాలన్న బలమైన సంకల్పంతో మనం ముందుకు సాగుతున్నామని తెలిపారు. 'సేవా సంకల్ప యాత్ర' లో పాల్గొంటున్నవారు ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని దేవాస్ జిల్లాకు చేరుకున్నారు.

### సేవే అత్యున్నత ధర్మం

ప్రజలకు సేవ చేయడమే యువత ప్రాథమిక లక్ష్యం కావాలని మోదీ అన్నారు. సేవ చేస్తూనే సేవా సందేశాన్ని ఇవ్వాలన్నారు. సేవ గురించి ప్రత్యేకంగా ఉపదేశించాల్సిన అవసరం లేదని వివరించారు. మనం సేవా సందేశాన్ని మాటలతో కాకుండా సేవ ద్వారానే అందిస్తామని పేర్కొన్నారు. సేవే అత్యున్నత ధర్మం అనే స్ఫూర్తితో ముందడుగు వేయాలన్నారు. గ్రామస్థుల వద్ద ఉన్న అపారమైన సాంప్రదాయ జ్ఞానాన్ని వారి నుంచి నేర్చుకోవాలని యువతకు మోదీ సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ సందేశా న్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయాలని కోరారు. యాత్ర సమయంలో 'శక్తి కీ సప్త ధార'(ఏడు శక్తి ప్రవాహాలు) గురించి ప్రజలతో మాట్లాడాలని చెప్పారు. ఆగస్టు 15న ప్రధాని సప్త ధార అనే ఏడు సూత్రాల సంస్కరణల చట్రాన్ని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. సేవా సంకల్ప యాత్రలో పాల్గొన్నవారు తమ అనుభవాలను ప్రధానమంత్రితో పంచుకున్నారు. ఓ యువ కుడు మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి స్ఫూర్తితో మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో ఒక గ్రామానికి మోదీ ఫాలియా అని పేరు పెట్టారు"అని చెప్పారు. జెన్--జెడ్ తరం మోదీకి మద్దతు ఇస్తోందని చెప్పారు.

### జీవితమంతా ప్రజల ఆశీర్వాదాలతోనే నడిచింది

వారణాసి, వాద్‌నగర్ ప్రాచీన నగరాలని, అవి ఇప్పటికీ చైతన్యవంతంగా ఉన్నాయని ప్రధాని మోదీ చెప్పారు. వాటిలో ఒకటి తన జన్మస్థలమని, మరొకటి తన 'కర్మభూమి'అని వ్యాఖ్యానించారు. పరిపాలనకు ప్రజాసేవే కేంద్రంగా ఉన్నప్పుడు, ప్రతి విధానానికి నాగరిక్ దేవో భవ(పౌరుడే దేవుడు) అనే సంకల్పం మూలంగా ఉంటుందని వివరించారు. ఎంతటి అధికారం దక్కినా మనది సేవా మార్గమేనన్న సంగతిని మన ప్రవర్తన ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా సేవామార్గం వీడకూడదని పిలుపునిచ్చారు. సేవా స్ఫూర్తితో చేసిన పనులను ప్రజలు గుర్తుంచుకుంటారని, సేవ చేసే వారిని ఆశీర్వదిస్తారని వెల్లడించారు. తన జీవితమంతా ప్రజల ఆశీర్వాదాలతోనే నడిచిందని, అవే తన జీవితానికి గొప్ప శక్తిగా నిలిచాయని ఉద్ఘాటించారు. ప్రజలకు సేవ చేస్తే దేశానికి చేసినట్లేనని ఉద్బోధించారు. అదే జీవితపు గొప్ప మంత్రమని అన్నారు. పేదలు, మహిళలు, బాలికలు, రోగులు, గిరిజనులతో సహా సమాజంలోని వివిధ వర్గాల ప్రయోజనం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సేవా స్ఫూర్తియే పునాది అని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. సేవా స్ఫూర్తిని దేశ విధానాలకు అన్వయించినప్పుడు, సేవయే దేశ ప్రగతికి అతిపెద్ద చోదక శక్తిగా మారుతుందన్నారు. 'వికసిత్ భారత్'సంకల్పంతో యువత మమేకం కావాలన్నారు. నేటి యువతరం అభివృద్ధి చెందిన భారతదేశానికి సృష్టికర్తలే కాకుండా, ఈ లక్ష్యం నెరవేరిన తర్వాత ప్రధాన లబి?ధదారులు కూడా అవుతారని స్పష్టంచేశారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో యాత్రలకు నాయకత్వం వహించానని చెప్పారు. యాత్ర అంటే కేవలం ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించడం మాత్రమే కాదని, ప్రజలను కలవడం, సమాజాలను అర్థం చేసుకోవడం, సేవా స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం కూడా అని వివరించారు.

# సన్నాలకు రికార్డు ధర

(మొదటి పేజీ తరువాయి)

రూ.2,441 ఉంది. ఏ-గ్రేడ్ ధాన్యమైతే క్వింటాల్‌కు రూ.2,461 ఉంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ లెక్క ప్రకారం చూస్తే ధర క్వింటాల్‌కు రూ.2,941 అవుతుంది. అయితే తేమ శాతం 17 మాత్రమే ఉండాలనేది ప్రభుత్వ నిబంధన. అంతకంటే ఎక్కువ తేమ ఉంటే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తీసుకోరు. ఎమ్మెస్పీ కూడా తరుగు లెక్కన తగ్గిపోతుంది.పచ్చి ధాన్యం ప్రైవేటు మార్కెట్ రేటు మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుంది. 20 - 30% వరకు తేమ ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యాపారులు ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.

సాధారణంగా దసరా పండుగ నాటికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వరి పంట కోతకు వస్తుంది. అయితే ఈసారి వరి కోతలు ముందుగానే ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలోనే పొరుగు జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు కూడా నిజామాబాద్ బాట పట్టారు. బీపీటీ ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.2,900-2,950 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. నెహ్రూనగర్‌కు చెందిన సూర్య అనే రైతు 15 ఎకరాల్లో బీపీటీ వరి కోయగా.. క్వింటాల్‌కు రూ.2,950 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. కొందరు రైతులు ధర రూ.3 వేల చొప్పున అయితేనే అమ్ముతామని వ్యాపారులను డిమాండ్ చేస్తున్నారు. అయితే పొలాల వద్దే ధాన్యం కొనుగోళ్లు జరుగుతుండటంతో ట్రేడర్లు రూ.50-100 ధర అధికంగా పెట్టేందుకు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. రవాణా ఖర్చులు క్వింటాల్‌కు రూ.150 చొప్పున అవుతున్నాయని, ఈ లెక్కన చూస్తే తమకు క్వింటాల్‌కు రూ.3,100 చొప్పున ధర పడుతుందని వ్యాపారులు చెబుతున్నారు. ఇక ఈసారి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనాలున్నాయి. ఇందులో సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పక్క జిల్లాలు, పొరుగు రాష్ట్రాలకు తరలుతుందని భావిస్తున్నారు.

### బియ్యం ధరలు పైపైకి...

ఇక బియ్యం ధరలు జూన్ నుంచి పోలిస్తే క్రమంగా పెరిగాయి. జూన్‌లో బీపీటీ సోనా మసూరి బియ్యం క్వింటాకు రూ.5,200 ఉండగా.. ప్రస్తుతం రూ.6 వేలకు చేరింది. జేఎ?సఆర్ ఫైన్ వెరైటీ 3 నెలల క్రితం రూ.6 వేలుండగా.. ప్రస్తుతం రూ.7,300 పలుకుతోంది. అంటే కిలోకు రూ.8 నుంచి రూ.13 వరకు బియ్యం ధరలు పెరిగాయి. మూడు నెలల కాలంలోనే బియ్యం ధరలు పెరగడానికి ప్రధాన కారణం కర్ణాటకలో క్రాప్ హాలిడే ప్రకటించడం అని చెబుతున్నారు. కర్ణాటకలో తుంగభద్ర ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించడంతో అక్కడ బియ్యం కొరత ఏర్పడింది. దీంతో బెంగళూరు ట్రేడర్లు మన బియ్యాన్ని అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఇటు మహారాష్ట్రలో కూడా బియ్యానికి డిమాండ్ ఏర్పడిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఇక తెలంగాణలో కూడా ఎల్‌నినో ప్రభావంతో నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద 50 శాతం పంట మాత్రమే సాగు చేయడం, రెండో పంట కూడా వచ్చే పరిస్థితి లేదని, క్రాప్ హాలిడే ప్రకటిస్తారన్న సమాచారం బియ్యం ధర పెరగడానికి కారణాలని మిల్లర్లు చెబుతున్నారు.

# దానంపై అనర్హత వేటు సబబే

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ జోయ్‌మల్యాబాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం గురువారం తొలి విచారణలోనే కొట్టేసింది. దానం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ వాదనలు ప్రారంభిస్తూ పిటిషనర్ తొలుత పార్టీ వీడినప్పటికీ తిరిగి సొంత ఇంటికి వచ్చారు (ఘర్ వాపసీ) కాబట్టి రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద అనర్హత వేటు వేయడానికి వీల్లేదని పేర్కొన్నారు. ఆ వాదనలతో ధర్మాసనం విభేదించింది. తొలుత దానం తరఫున ముకుల్‌రోహత్గీ వాదనలు వినిపిస్తూ ఒకసారి పార్టీ వదిలిపోయిన వ్యక్తి తప్పు తెలుసుకొని తిరిగి వచ్చినప్పుడు పార్టీ క్షమిస్తే ఆయన కొనసాగడానికి వీలుందని పేర్కొన్నారు. "పదో షెడ్యూల్‌లో రెండు భాగాలున్నాయి. అందులో తొలి భాగం.. ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడం గురించి చెబుతోంది. రెండో భాగంలో.. పార్టీ విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి వచ్చినప్పుడు ఆ తప్పును క్షమించే నియమం ఉంది. ఇక్కడ పిటిషనర్ వ్యవహారం ఈ రెండో భాగమైన ఘర్‌వాపసీ కిందికి వస్తుంది" అని అన్నారు. "స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని వదులుకున్నప్పుడు ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. పార్టీ తిరిగి తీసుకోవచ్చు... కానీ సభలోకి వెళ్లడానికి వీలుకాదు" అని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. "పదో షెడ్యూల్‌లోని నిబంధనల ప్రకారం స్వచ్ఛందంగా పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నప్పుడు, పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా సభలో ఓటేయడం, లేదంటే ఓటింగ్‌కు గైర్హాజరవడం, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ నుంచి ముందస్తు అనుమతిలేకుండా చేసిన చర్యను 15 రోజుల్లోపు పార్టీ క్షమించకపోతే మాత్రమే అనర్హత వర్తిస్తుంది. ఒకవేళ సభ్యుడు చేసిన తప్పును పార్టీ క్షమించి తిరిగి తీసుకుంటే అతనిపై పడ్డ మచ్చ తొలగిపోయినట్లే" అని ముకుల్‌రోహత్గీ వాదించారు. ఆ వాదనతో జస్టిస్ బాగ్చి విభేదించారు. ఆ క్షమాపణ అన్నది పదో షెడ్యూల్‌లోని సెక్షన్ 2(బి)కి మాత్రమే వర్తిస్తుందని.. కానీ పిటిషనర్ ఇక్కడ సెక్షన్2(ఎ)కి అతీతంగా వెళ్లారని అన్నారు. దానంపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను కొట్టేస్తూ స్పీకర్ ఇచ్చిన తీర్పును జస్టిస్ బాగ్చి గుర్తుచేసుకుంటూ 'స్పీకర్ భావవ్యక్తీకరణ మమ్మల్ని ముగ్ధుల్ని చేసింది' అని వ్యాఖ్యానించారు. "పిటిషనర్‌పై పార్టీ దయతలచినా, స్పీకర్ అలా వ్యవహరించకుండా ఉండాల్సింది. పదో షెడ్యూల్‌లోని నిబంధనలు ఉన్నది ఫిరాయింపుదారులను నియంత్రించేందుకే తప్పితే వారికి ప్రయోజనం కల్పించడానికి కాదు" అని గుర్తుచేశారు. న్యాయమూర్తి అభిప్రాయంతో ముకుల్‌రోహత్గీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక క్లాజ్‌కు వర్తించే క్షమాపణ మరో క్లాజ్‌కు ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. తప్పు చేసిన వ్యక్తి పశ్చాత్తాపం చెంది తిరిగి సొంత గూటికి వచ్చినప్పుడు క్షమించడానికి రాజ్యాంగం అనుమతిస్తోందని తెలిపారు. ఆ వాదనతో జస్టిస్ మోహన విభేదించారు. అలా అనుమతిస్తున్నది తిరిగి పార్టీలోకి రావడానికి తప్పితే సభలోకి వెళ్లడానికి కాదన్నారు. పిటిషనర్ తమను వదిలిపెట్టి పోయినట్లు పార్టీ ఎన్నడూ ఫిర్యాదు చేయలేదని ముకుల్ రోహత్గీ పేర్కొన్నారు. భారాస తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు జోక్యం చేసుకుంటూ పిటిషనర్‌ను పార్టీ క్షమించిందన్న వాదనను తోసిపుచ్చారు. దాంతో జస్టిస్ బాగ్చి ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ తాము ఇప్పటివరకు భాజపా ఎమ్మెల్యే మాత్రమే ఫిర్యాదు చేశారనుకున్నామని, భారాస ఎమ్మెల్యే కూడా ఫిర్యాదు చేసిన తర్వాత ఇంకేం ఉందని ప్రశ్నించారు. "పిటిషనర్ ఇప్పటికీ భారాస ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ ముందు భారాస చెప్పింది" అని ముకుల్‌రోహత్గీ పేర్కొనగా భారాస న్యాయవాది దాన్ని ఖండించారు. "ఇక్కడ అనర్హతవేటు వేసినా ఏం నష్టం ఉంది? వెంటనే మళ్లీ పోటీ చేయొచ్చు. సీఎం కూడా కావొచ్చు" అని జస్టిస్ బాగ్చి నవ్వుతూ వ్యాఖ్యానించారు.

# జిన్‌పింగ్‌కు ట్రంప్ ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

గమనార్హం. ఈ సందర్భంగా విమానాశ్రయంలో అమెరికాకు చెందిన 500మంది సైనికులు జిన్‌పింగ్‌కు సైనిక వందనం సమర్పించారు. అనంతరం ఇరుదేశాల జాతీయ గీతాలాపన కొనసాగింది. జాతీయాలాపన కొనసాగుతుండగా గగనతలంపై నుంచి బీ బాంబర్ యుద్ధ విమానం గౌరవ సూచకంగా ఎగురుతూ దూసుకువెళ్లింది. ఈ సందర్భంగా ట్రంప్ ఆ పెద్ద శబ్దానికి కలవరపాటుకు గురయ్యారు.జిన్‌పింగ్ రాక సందర్భంగా స్వాగతానికి పరిచిన రెడ్ కార్పెట్‌ను భద్రతా సిబ్బంది చేతులతో శుభ్రం చేయడం గమనార్హం. జిన్‌పింగ్ దంపతులకుకు వైట్‌హౌస్‌లో అధికారిక విందు ఏర్పాటు చేశారు. అనంతరం ట్రంప్, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. ఈ చర్చల్లో ముఖ్యంగా తైవాన్, రష్యా నుంచి చమురు, గ్యాస్‌ల కొనుగోలు, సెమీ కండక్టర్ తయారీ తదితర అంశాలపై చర్చించనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ట్రంప్, జిన్‌పింగ్ ఈ ఏడాదిలో కలవడం ఇది మూడోసారి కావడం గమనార్హం. గత రెండు సమావేశాల్లో ఈ ఇరువురి మధ్య పెద్ద ఒప్పందాలేవీ కుదరలేదు కానీ చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. పదే పదే ట్రంప్ సుంకాల బెదిరింపులతో గుర్రుమీదున్న చైనా అధ్యక్షుడు ఎట్టకేలకు సమావేశం అవుతుండడం విశేషం.

# ఐబొమ్మ రవికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

రవి తరఫు న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫ్రీజ్ చేసిన రూ.3 కోట్ల నగదును కూడా వెంటనే రిలీజ్ చేసేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

### ఖాతాల వాడకానికే గ్రీన్ సిగ్నల్

పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. రవి తన అవసరాల నిమిత్తం ఆ బ్యాంకు ఖాతాలను సాధారణ లావాదేవీల కోసం ఉపయోగించుకోవడానికి మాత్రం అనుమతినిచ్చింది. అయితే, ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్ల నగదును విడుదల చేయడానికి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనివల్ల ఖాతాలు ఆపరేట్ చేసుకోవడానికి అవకాశం దక్కినప్పటికీ, ఆ భారీ మొత్తానికి సంబంధించి ప్రస్తుతానికి ఊరట లభించలేదన్న స్పష్టత వచ్చింది.

# నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడాలని స్పీకర్ ప్రయత్నించారని, కానీ.. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు ఆ ఎమ్మెల్యేలకు గుణపాఠంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతైనా వారికి కనువిప్పు కలగాలన్నారు. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరిస్తానన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇప్పుడేమి చేస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో ఆయన రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చినా స్పీకర్ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు మాటలతో కాలం గడుపుతున్నారని, రాష్ట్రం తిరోగమనం దిశలో పయనిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో పేరు చెప్పి చేతులు దులుపుకొంటున్నారని, ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీస్తే సహించలేక పోతున్నారని అన్నారు.

# 22ఏలో ఉన్నా.. రిజిస్ట్రేషన్

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించే చర్యల్లో భాగంగానే సహచర మంత్రులతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

### కొన్నేళ్లుగా కష్టంగా రిజిస్ట్రేషన్లు

భూములు రికార్డుల్లో 22ఏ జాబితాలో నమోదు కావడం వల్ల వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం అనేక ప్రాంతాల్లో ప్రజలకు సమస్యగా మారింది. ఒకవైపు తాము కొనుగోలు చేసిన ఆస్తులకు సంబంధించి పత్రాలు, లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు ఉన్నప్పటికీ.. రిజిస్ట్రేషన్ సమయంలో 22ఏ అంశం అడ్డంకిగా మారడంతో యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకు రుణాలు, ఆస్తుల విక్రయాలు, వారసత్వ బదలాయింపులు తదితర అంశాలపైనా ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో 22ఏ జాబితాలో ఉన్న ప్రతి భూమినీ ఒకే రకంగా చూడకుండా.. భూమి స్వభావం, అందుబాటులో ఉన్న రికార్డులు, సంబంధిత ప్రభుత్వ సంస్థలు ఇచ్చిన అనుమతులు, న్యాయపరమైన అంశాలను పరిశీలించి అర్హత ఉన్న కేసులకు పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా జారీ చేసిన ఉత్తర్వులు ఈ ప్రక్రియలో కీలక అడుగుగా భావిస్తున్నారు.

### అనుమతులుంటే రిజిస్ట్రేషన్‌కు అవకాశం


జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, పురపాలక సంస్థలు లేదా ఇతర పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల నుంచి చెల్లుబాటయ్యే అనుమతులు పొందిన ఆస్తులకు ఈ రిజిస్ట్రేషన్ నిర్ణయం వర్తించనుంది. లేఅవుట్, భవన నిర్మాణ అనుమతి లేదా అపార్ట్‌మెంట్ నిర్మాణానికి సంబంధించిన చట్టబద్ధమైన అనుమతులు ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్లను నిర్దేశిత నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. అనుమతి పొందిన అనంతరం జరిగిన రిజిస్ట్రేషన్లకు సంబంధించి దరఖాస్తుదారులు ఏదో ఒక లింక్ డాక్యుమెంట్‌ను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. 22ఏ జాబితా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్న విషయాన్ని మంత్రి పొంగులేటి ప్రస్తావించారు. రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాల్లోని సుమారు 64 కాలనీల ఇళ్ల క్రమబద్ధీకరణ సమస్యకు జీవో 118కు అనుగుణంగా మెమో జారీ చేసినట్లు తెలిపారు. అలాగే దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న సింగరేణి కార్మికుల ఇళ్ల క్రమబద్ధీకరణ సమస్యకు జీవో 76 ద్వారా పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో 22ఏలో ఉన్నప్పటికీ ప్రభుత్వ సంస్థల అనుమతులు పొందిన ఆస్తుల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులను తొలగించే ప్రయత్నం జరుగుతోంది.

### సమస్యలను పరిష్కరించేందుకు కమిటీ

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు తలెత్తితే వాటిని పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లా స్థాయి కమిటీకి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా రిజి?రస్ట్రార్, హెచ్‌ఎండీఏ/పురపాలక సంస్థ/గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఎదురయ్యే సమస్యలను ఈ కమిటీ పరిశీలించి పరిష్కరించనుంది. భూమి, ఇళ్లకు సంబంధించిన సమస్యలతో ప్రజలు ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితికి ముగింపు పలకడమే ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. 22ఏలో ఉన్న అన్ని భూములను ఒకే గాటన కట్టకుండా.. అర్హమైన సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.

# ఈ శతాబ్దపు అతిపెద్ద అబద్ధం ఇదే

## నెతన్యాహు కీలక ప్రసంగం



గాజాలో తాము మారణహోమానికి పాల్పడుతున్నామన్న ఆరోపణలను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు "శతాబ్దపు అతిపెద్ద అబద్ధం" అని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రపంచ దేశాల నేతలను ఉద్దేశించి అన్నారు. అదే సమయంలో ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని సమర్థించుకున్నారు. నెతన్యాహు ప్రసంగం ప్రారంభమైన సమయంలో పెద్ద సంఖ్యలో ప్రతినిధులు సభ నుంచి వాకౌట్ చేశారు. నెతన్యాహు ప్రసంగించేందుకు వేదికపైకి వచ్చినప్పుడు సభలో కొందరు చప్పట్లు కొట్టగా, మరికొందరు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు ప్రతినిధులు బయటకు వెళ్లడంతో సభలో చాలా సీట్లు ఖాళీగా కనిపించాయి. సభలో క్రమశిక్షణ పాటించాలని సర్వసభ్య సమావేశ అధ్యక్షుడు ఖలీలుర్ రెహమాన్ పలుసార్లు కోరారు. బయటకు వెళ్లిన ప్రతినిధులను ఉద్దేశించి నెతన్యాహు "నైతికంగా పిరికివాళ్లు ఎవరైనా ఇంకా సభలో ఉండి ఉంటే.. దయచేసి బయటకు వెళ్లండి" అని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ ఆత్మరక్షణలో భాగంగానే ఇరాన్‌పై దాడి చేసిందని నెతన్యాహు పేర్కొన్నారు. "ఇజ్రాయెల్ తనను తాను రక్షించుకోవడం ద్వారా ఈ సభ నుంచి బయటకు వెళ్లిన దేశాల్లో చాలావాటినీ రక్షిస్తోంది.



# రేకొండ రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి.. సమస్య పరిష్కరించాలి

- మంత్రి పొంగులేటికి

మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వినతి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 24 ప్రజా తీర్పు**

జిల్లాలోని చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామం సర్వే నం 927, ఇతర సర్వే నంబర్లలోని భూములు సాగుచేసుకొని జీవిస్తున్న రైతులకు ఆ భూముల పట్టాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఖాస్తులో ఉండి సాగుచేసుకొని జీవిస్తున్న రైతుల భూములకు పట్టాలు ఇచ్చి భూ సమస్యలు పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ హైదరాబాద్ లోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రేకొండ రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట రైతులు చాడ శ్రీధర్ రెడ్డి, పరిపాటి వెంకటరెడ్డి, బావు రవీందర్, సుధాకర్, రాగులు సంపత్ రెడ్డి, మిరియాల కనకారెడ్డి, చాడ సతీష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనంపై కీలక సూచనలు...

- జగిత్యాల సి ఐ కరుణాకర్.

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 24.**



జగిత్యాల పట్టణం లో గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు జగిత్యాల టౌన్ పోలీసులు పలు కీలక సూచనలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గణేష్ మండపాల నిర్వాహకులు, పట్టణ ప్రజలు పోలీసుల సూచనలు, అమలులో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జగిత్యాల టౌన్ సి ఐ కరుణాకర్ కోరారు. నిమజ్జన ఊరేగింపుల్లో డి జె లు, ప్యాడ్ బ్యాండ్లు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్స్ లేదా ఇతర శబ్ద పరికరాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడరాదని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తి, శాంతి, సామరస్యంతో నిమజ్జనోత్సవాలను నిర్వహించుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అలాగే నిమజ్జన ఊరేగింపు సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులకు సహకరించాలని పట్టణ ప్రజలను కోరారు.



# ఘనంగా మావోయిస్టు రామ్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**కోరుట్ల సెప్టెంబర్ 24 (ప్రజాతీర్పు)**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన మావోయిస్టు పసుల రామ్ రెడ్డి 26వ వర్ధంతి వేడుకలు ఆయన నివాసంలో ఆయన భార్య మాజీ మావోయిస్టు నాయకురాలు పసుల వసంత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాలను గుర్తు చేస్తూ జోహార్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ మావోయిస్టురాలు పసుల వసంత, ఉయ్యాల నరసయ్య, పసుల కృష్ణ ప్రసాద్, బలిజ రాజారెడ్డి, తిపిరి గంగాధర్, ఉయ్యాల శోభన్, ఉయ్యాల శేఖర్, గంగాధర్, ప్రసాద్, వామన్, కొండ లక్ష్మి, శాంత, దేవరత్న, విజయ, బలిజ పద్మ, నర్మదా, సుభద్ర, తుక్కమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.1,75,000 లకు లడ్డుని గెలుచుకున్న కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు

**కూకట్పల్లి, సెప్టెంబర్ 24(ప్రజాతీర్పు)**




కూకట్పల్లి పాపా రాయుడు నగర్‌లోని కాకతీయ స్కూల్ డైరెక్టర్ పెండ్యాల తిరుపతి రావు వినాయక చవితి ఉత్సవాల్లో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పాల్గొని రూ. 1,75,000/-లకు లడ్డూను దక్కించుకున్నారు. భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను దక్కించుకున్న పెండ్యాల తిరుపతి రావు కి నిర్వాహకులు, భక్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అక్రమ నిర్మాణాలకు అధికారుల అండదండలా

- ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోరా బడా బిల్డర్లపై చర్యలు ఎప్పుడు
- పేదలకే పరిమితమా హైడ్రా చర్యలు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా మౌనమెందుకు?

**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 24 ప్రజా తీర్పు**

అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వస్తున్నప్పటికీ, సంబంధిత పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నా, సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు బిల్డర్లు నిబంధనలను పక్కనపెట్టి నిర్మాణాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు అందినప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండగా, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అధికారుల వ్యవహారశైలిపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొందరు బిల్డర్లకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన వారికీ, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారికీ మధ్య తేడా స్పష్టంగా ఉండాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వివక్ష ఉండకూడదని ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా



### పట్టించుకోరా

అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లయితే ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు ముందస్తుగా స్పందించకపోతే భవిష్యత్తులో సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు.

### హైడ్రా చర్యలు బడా బిల్డర్లపై ఎప్పుడు

అక్రమ నిర్మాణాల విషయంలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై మాత్రమే చర్యలు తీసుకుంటున్నారా పెద్ద బిల్డర్లు, ఆర్థికంగా బలమైన వ్యక్తుల నిర్మాణాలపై కూడా అదే స్థాయిలో తనిఖీలు జరుగుతున్నాయా అనే ప్రశ్నలు



ప్రజల్లో వినిపిస్తున్నాయి.

### చట్టం ముందు అందరూ సమానమే కాదా

అక్రమ నిర్మాణాలు ఎక్కడ ఉన్నా, వాటి వెనుక ఎవరున్నా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, అందిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రశ్న ఒక్కటే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు స్పందించరా బడా బిల్డర్ల నిర్మాణాలపై తనిఖీలు ఎప్పుడు హైడ్రా, పట్టణ ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు ఈ ఆరోపణలపై ఎప్పుడు స్పందిస్తారు

# బీపీ బెల్ మోగుతోంది.. జాగ్రత్త పడాల్సిందే!

- మారుతున్న జీవనశైలి.. పెరుగుతున్న రక్తపోటు ముప్పు
- క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలంటున్న తాండూర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ రాణి

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 24**



మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా రక్తపోటు (బీపీ) సమస్య పెరుగుతోందని తాండూర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ రాణి తెలిపారు. శారీరక శ్రమ తగ్గడం, అధిక ఉప్పు--కొవ్వు పదార్థాల వినియోగం, ఫాస్ట్‌ఫుడ్, పని ఒత్తిడి, నిద్రలేమి, అధిక బరువు వంటి కారణాలు బీపీ ముప్పును పెంచుతున్నాయని పేర్కొన్నారు.

### యువతలోనూ బీపీ ముప్పు

బీపీ సమస్య వృద్ధుల్లోనే కాకుండా యువతలోనూ కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా ప్రారంభ దశలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవచ్చని తెలిపారు. అందువల్ల లక్షణాలు లేవని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా బీపీ పరీక్షించుకోవాలని సూచించారు.

### లక్షణాలు కనిపించవచ్చు.. కానీ నిర్ధారణకు పరీక్షే ముఖ్యం

కొంతమందిలో తలనొప్పి, తల తిరగడం, నీరసం, చూపు మసకబారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఛాతీలో అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించవచ్చన్నారు. అయితే ఇవి ఇతర ఆరోగ్య సమస్యల్లోనూ కనిపించే అవకాశం ఉన్నందున లక్షణాల ఆధారంగా మాత్రమే బీపీని నిర్ధారించలేమని వివరించారు.

### నిర్లక్ష్యం చేస్తే అవయవాలపై ప్రభావం

బీపీ దీర్ఘకాలం నియంత్రణలో లేకపోతే గుండె, మెదడు, మూత్రపిండాలు, కళ్లతో పాటు రక్తనాళాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. గుండె జబ్బులు, పక్షవాతం, మూత్రపిండాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యల ముప్పు పెరగవచ్చని హెచ్చరించారు.

### జీవనశైలిలో మార్పులు అవసరం

ఆహారంలో ఉప్పును పరిమితం చేయడం, కూరగాయలు--పండ్లు ఎక్కువగా తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నియంత్రించుకోవడం, పొగతాగడం--మద్యపానానికి దూరంగా ఉండడం, తగినంత నిద్రపోవడం వంటి అలవాట్లు బీపీ నియంత్రణకు సహాయపడతాయని తెలిపారు. ఇప్పటికే బీపీ ఉన్నవారు వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా వాడాలని, వైద్యుల సలహా లేకుండా మందులను స్వయంగా నిలిపివేయకూడదని స్పష్టం చేశారు.

### "లక్షణాల కోసం వేచి ఉండొద్దు"

"బీపీని ముందుగానే గుర్తించి నియంత్రించుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండకుండా క్రమం తప్పకుండా బీపీ పరీక్షించుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, సరైన నిద్రతో పాటు వైద్యుల సూచనలు పాటించడం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చు" అని డాక్టర్ ఝాన్సీ రాణి సూచించారు.



# సేవా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సేవా సభ్యులు, ట్రైనర్స్‌తో సమీక్షా సమావేశం

- భూనిర్వాసితులకు ఉచిత వృత్తి విద్యా కోర్సులు అందించాలిలి

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజాతీర్పు ఇల్లందు) సెప్టెంబర్ 24**

ఏరియాలోని వైసిఒఏ క్లబ్, 24 ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి నిర్వహించనున్న ఉచిత వృత్తి విద్యా కోర్సులపై సేవా అధ్యక్షురాలు శ్రీమతి వి. రమ ఆధ్వర్యంలో సేవా సభ్యులు, ట్రైనర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు శ్రీమతి వి. రమ మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని భూనిర్వాసితులకు ఉచిత వృత్తి విద్యా కోర్సులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూములు కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి, వారు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఆర్థికంగా స్థిరపడేలా సింగరేణి సేవా సమితి ద్వారా తోడ్పాటు అందించాలని అన్నారు. ఉచిత వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకుని భూనిర్వాసితులు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే 2026--27 సంవత్సరానికి సింగరేణి సేవా సమితి, ఇల్లందు ఏరియాఆధ్వర్యంలోనిర్వహించనున్న ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ డి.టి.పి వంటి ఉచిత వృత్తి శిక్షణా కోర్సులకు శిక్షకులను ఎంపిక చేయనున్నట్లు సేవా అధ్యక్షురాలు తెలిపారు. ఆయా కోర్సుల్లో ప్రావీణ్యం, శిక్షణ ఇవ్వగల సామర్థ్యం ఉన్న ఆసక్తిగల యువతులు ఈ నెల 28వ తేదీలోపు జీఎం కార్యాలయంలోని సింగరేణి సేవా సమితి కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ జి.సుధాకర్, సెవా సెక్రెటరీ ఎల్ సులక్షణ సేవా మెంబర్స్ మరియు సేవా ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మంత్రి అడ్లూరి పరామర్శ

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 24:**



వినాయక నిమజ్జనం సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన కొప్పుల రాజశేఖర్ కుటుంబాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పరామర్శించారు. కొత్తపేట గ్రామంలో రాజశేఖర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వెంట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గెల్లు చంద్రశేఖర్ యాదవ్, కందికట్ల రాజేశం, పోలోజు శ్రీనివాస్, గుర్రాల శ్రవణ్ రెడ్డి, పొట్లపల్లి సత్యనారాయణ రావు, న్యాతరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రి పొన్నం సమీక్ష

- ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 24**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన, కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. నూతన కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌తో పాటు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రారంభోత్సవం అనంతరం నూతన కలెక్టరేట్‌లో అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాపోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్ తదితర ప్రజాప్రతినిధులు ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్‌కు ఘన సన్మానం

- మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పిన్నింటి సంగీత రెడ్డి, నగర అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్‌లకు సన్మానం

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు కరీంనగర్)**

**సెప్టెంబర్ 24**




ఇటీవల నూతనంగా నియమితులైన తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పిన్నింటి సంగీత రెడ్డి, తెలంగాణ రక్షణ సేన నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్లను జిల్లా దళిత సేన నాయకులు ఘనంగా సన్మానించారు. దళిత సేన జిల్లా నాయకుడు చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత సేన జిల్లా నాయకుడు చంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా దళితులు, బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పార్టీ మరింత చురుకైన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంటి శ్రీనివాస్ సూచించారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జిల్లాలో తెలంగాణ రక్షణ సేనను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. దళితులు, బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తామని హరిప్రసాద్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన ప్రజల పక్షాన పనిచేస్తుందని హరిప్రసాద్ అన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యతతో, సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు మ్యాకల తిరుపతి, శ్రీరాముల రమేష్, ధర్మరెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, ఉల్లేంగుల నరేష్, లంక మనోజ్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులను అభినందిస్తూ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.



## పోశెట్టి 45వ వర్ధంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 24**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు పోతుగంటి పోశెట్టి నివాళి గీతాన్ని గురువారం స్థానిక సీపీఐ పట్టణ కార్యాలయంలో ఆయన కుమారుడు పోతుగంటి అశోక్ ఆవిష్కరించారు. పోశెట్టి 45వ వర్ధంతిని పురస్కరించుకుని తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, బెల్లంపల్లిలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేయడంలో పోశెట్టి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పార్టీని బెల్లంపల్లికి తీసుకురావడం తో పాటు నాయకులను తీర్చిదిద్ది, కార్యకర్తలను సమీకరించి పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. ఆయన నాయకత్వంలో బెల్లంపల్లిలో సీపీఐ కంచుకోటగా ఎదిగిందన్నారు. ఆసిఫాబాద్ సమితికి మూడుసార్లు ఉపాధ్యక్షుడి గా,ఒకసారి అధ్యక్షుడిగా చాకేపల్లికి వరుసగా నాలుగు సార్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా కూడా ప్రజలకు సేవలందించి ప్రజల మనిషిగా వారి గుండెల్లో నిలిచిపోయారని గుర్తుచేశారు. పోశెట్టి పోరాట జీవితం, ప్రజా సేవ, కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన చేసిన కృషిని భావితరాలకు పరిచయం చేసే ఉద్దేశంతో నివాళి గీతాన్ని రూపొందించినట్లు గీత రచయిత, పోశెట్టి మనవడు పోతుగంటి భరత్ రుషి తెలిపారు. పోరాట యోధుడిగా ఆయన ప్రదర్శించిన స్ఫూర్తి, ప్రజా నాయకుడిగా అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యుడు గుండా చంద్రమాణిక్యం, బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు అక్కేపల్లి బాపు, ఎస్సీడబ్ల్యూ అసిస్టెంట్ సెక్రటరీ దాసరి తిరుపతిగౌడ్, ప్రజా నాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు బొంకురి రామచందర్, నాయకులు స్వామిదాస్, ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.




## బొమ్మరం గ్రామంలో పోషణమాసం కార్యక్రమంలో పాల్గొని బాలమృతం తిని చూసిన సర్పంచ్ మట్టెల రమేష్ యాదవ్

**(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) సెప్టెంబర్ 24.**

మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామంలోని అంగన్వాడీ పోషణమాసం ప్రోగ్రామ్ లో పాల్గొని బొమ్మరం గ్రామ సర్పంచ్ మట్టెల రమేష్, ఐ సీ డి ఏ సూపర్వైజర్ మాధవి మేడమ్ అద్వైరంలో జరిగిన ఈ ప్రోగ్రాంలో ముఖ్య అతిథి సర్పంచ్ మట్టెల రమేష్....

**బాలాంతలకి పోషక ఆహారం గురించి చెప్పి**

చిన్నపిల్లలకి ఎలాంటి ఆహారంఇవ్వాలి అని చెప్పిన మాదవి అలాగే 6 చిన్న పిల్లలకి అన్న ప్రసాదం తినిపించి 6 విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అలాగే స్కూల్ అంగన్వాడీ టీచర్ మట్టెల సంతోషీ నీ సన్మానించరు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ×ళూ నాగమణి ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహమ్మద్ సలీం కుటుంబానికి రూ.15,150 మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు ) సెప్టెంబర్ 24**

ఇల్లందు ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తూ 18.07.2026న మృతి చెందిన మహమ్మద్ సలీం కుటుంబానికి సింగరేణి సంస్థ తరఫున రూ.15,150 విలువైన మ్యాచింగ్ గ్రాంట్ బెనవలెంట్ ఫండ్ చెక్కును అందజేశారు.ఇల్లందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో గల ఎస్.ఓ. టు జీఎం చాంబర్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో మహమ్మద్ సలీం నామిని, ఆయన భార్య మహమ్మద్ షహనాజ్ బేగంకు ఎస్.ఓ. టు జీఎం జాకీర్ హుస్సేన్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఉద్యోగి మృతి చెందిన సమయంలో వారి కుటుంబానికి అందించే ఇటువంటి సంక్షేమ ప్రయోజనాలు వారికి ఎంతో అండగా నిలుస్తాయని అన్నారు. మొత్తం చిన్నదైనా, కష్ట సమయంలో కుటుంబానికి కొంత ఆర్థిక భరోసాను అందించి, వారు తిరిగి నిలబడేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఉద్యోగుల నుంచి బెనవలెంట్ ఫండ్ కోసం సమకూరే మొత్తానికి సంస్థ మ్యాచింగ్ గ్రాంట్‌ను అందించడం ద్వారా కుటుంబాలకు మరింత ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి బెనవలెంట్ ఫండ్ కోసం రికవరీ చేసిన మొత్తాల ద్వారా సమకూరిన నిధులతో పాటు సింగరేణి సంస్థ మ్యాచింగ్ గ్రాంట్‌ను అందజేయడం ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్)అజ్మీర్ తుకారం, ఎస్.ఈ. (సివిల్) వినయ్ సాగర్, సీనియర్ పి.ఓ జి. సుధాకర్, ఏఐటీయూసీ నుంచి శ్రీ లచ్చిరాం, ఐఎన్‌టీయూసీ నుంచి యాదగిరి, క్లార్క్ అప్పిరెడ్డి పాల్గొన్నారు.



## జిల్లాను బాల్య వివాహ రహిత మరియు పోక్సో కేసుల్లేని జిల్లాగా మార్చడమే లక్ష్యం:

అదనపు కలెక్టర్ రాజా గౌడ్...

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 24.**

గురువారం నాడు జిల్లా సంక్షేమ శాఖ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగాల ఆధ్వర్యంలో, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్ ఆధ్వర్యంలో గౌరవ అదనపు కలెక్టర్ రాజా గౌడ్ అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధన మరియు పోక్సో కేసుల నివారణకై జిల్లా స్థాయి వార్షిక కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక సమావేశం జరిగింది. గౌరవ అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ గారి ఆదేశానుసారం, మిషన్ వాత్సల్య కింద 2026-27 సంవత్సరానికి గాను బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 మరియు పోక్సో చట్టం-2012 ను పటిష్టంగా అమలు చేయడానికి ఈ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను రూపొందించారు. ఈ కార్యాచరణ ప్రణాళికను ప్రతి మండలంలో మరియు అన్ని గ్రామాలలో నెలవారీ ప్రాతిపదికన పకడ్బందీగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

అన్ని జిల్లా స్థాయి అధికారుల మరియు ప్రభుత్వ శాఖల సమన్వయంతో (విద్యాశాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీసు మరియు ఆరోగ్య శాఖలు) కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమష్టి కృషితో జిల్లాను పూర్తిగా "బాల్య వివాహ రహిత జిల్లాగా" మరియు "పోక్సో కేసులు లేని జిల్లాగా" అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. "బాల్య వివాహం - బతుకు ఆగం" పేరుతో పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించడం, గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు జరపడం వంటివి ఈ కార్యాచరణ ప్రణాళికలో ముఖ్యమైన అంశాలు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి , జిల్లా ఆరోగ్య శాఖా అధికారి డా. సుజాత,లు వేరలక్ష్మి, జయ ప్రద, వాణిశ్రీ మరియు పద్మ, డీసీపీఓ సురేష్, విద్యాశాఖ కో ఆర్డినేటర్ మహేష్ మరియు అలాగే జిల్లా సంక్షేమ సమితి సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సాధికారత విభాగం, సఖి విభాగం, భరోసా కేంద్ర అధికారులు మరియు ఎన్జీవో ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రశాంత్ నగర్ గణనాథ మండపంలో మహా అన్నసమారాధన...

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 24 (ప్రజా తీర్పు)**



చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 2500 మందికి అన్న ప్రసాద వితరణ. శేరిలింగంపల్లి ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 2500 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చింతకింది గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించానని అన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ, లింగంపల్లి రేయిన్ బ్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్ గణనాథ మండపాల వద్ద వెయ్యి మంది చొప్పున ఇప్పటికే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. ప్రశాంత్ నగర్ కాలనీ గణనాథ మండపం వద్ద 2500 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు అవకాశం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పరిసర కాలనీల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు పై సంబరాలు

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 24**



సిరిసిల్ల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతాధన్యవాదాలు తెలుపుతూ ఎల్లారెడ్డిపేట లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సాయంత్రం సంబరాలు జరిపారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య మాట్లాడుతూ . సిరిసిల్ల నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని అలాగే తెలంగాణ పబ్లిక్ స్కూల్ కూడా మంజూరు చేశారని తెలిపారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలోపటాకాలు పేల్చి స్వీట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిర్రం నాగరాజు యాదవ్ నెత్తట్ల లక్ష్మయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, షేక్ గౌస్ , గుండాటి రామ్ రెడ్డి, నంది కిషన్, పందిర్ల శ్రీనివాస్, తేజ శ్రీనివాస్, రాజ్ కుమార్,గోపాల్ శ్రీపాల్ రెడ్డి, సాయి రెడ్డి, బండారి బాల్ రెడ్డి. కోనేటి పోచయ్య. కోనేటి శ్రీనివాస్ రాజిరెడ్డి, లక్ష్మణ్ వంగ శ్రీకాంత్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజాతీర్పు సిరిసిల్ల) సెప్టెంబర్-24,**

సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొని.. వారి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఈ రోజు ఆహార పదార్థాలు సిద్ధంగా ఉన్నాయో పరిశీలించారు. అనంతరం వసతి గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్ లో వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# ఊరంతా గణపయ్య నామస్మరణ.. వైభవంగా సాగిన వినాయక నిమజ్జన శోభాయాత్ర

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 24**



నవరాత్రుల పర్వదినాల్లో అశేష భక్తజనం చేత విశేష పూజలందుకున్న గణనాథులకు తాండూర్ మండలంలో ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు గురువారం ఉదయం భక్తులు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. స్థానిక విద్యాభారతి ఉన్నత పాఠశాలలో ప్రతిష్ఠించిన గణపతికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై గణనాథుడిని ఉంచి పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో మహిళా భక్తుల కోలాటాలు, యువత, విద్యార్థుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ తాండూర్ పురవీధులు గణపయ్య నామస్మరణతో మార్మోగాయి. భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. శోభాయాత్ర అనంతరం గణనాథులను స్థానిక నదికి తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మండల ప్రజలు, భక్తులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా గణపతి నిమజ్జనం

## 1.36 లక్షలకు లడ్డూను దక్కించుకున్న రాజేశ్వర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్:సెప్టెంబర్ 24,ప్రజా తీర్పు**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పద్మనగర్ ఫేజ్-2, రోడ్ నంబర్ 21లో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణనాథుని లడ్డును ఈ సందర్భంగా వేలం వేశారు. ఈ వేలంపాటలో రాజేశ్వర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని రూ. 1,36,000లకు లడ్డును దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నామని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. గణనాథుని ఆశీస్సులు తన కుటుంబంతో పాటు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా త్రిశూల్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధల మధ్య గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# తల్లినికోల్పోయిన చిన్నారులకు రూ.15 వేల ఆర్థిక సహాయం

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 24 (ప్రజాతీర్పు)**

తల్లినికోల్పోయిన చిన్నారులకు వారి దీన పరిస్థితిని చూసిన సర్పంచ్ ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు... వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో జరిగిన విషాద ఘటనలో హత్యకు గురైన వివాహిత కుటుంబానికి పదిర గ్రామ సర్పంచ్ బోనాల మణెమ్మ తనయుడు సాయి రూ. 15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతురాలికి ముగ్గురు చిన్నారులు ఉండటంతో వారి విద్యా అవసరాలకు కొంతమేర అండగా నిలిచేందుకు ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని చిన్నారుల చదువుకు సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ తో పాటు బీజేపీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, గోపన్నగారి కొమురయ్య, పద్మారెడ్డి, నర్సింలు, పిట్ల శృతి ఎల్లం, పరశురాం రెడ్డి పాల్గొన్నారు.

# సాయి అనుశ్రీ నగర్లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

- మహాగణపతి లడ్డును పొందిన లక్ష్మీ వీరమల్లు కుటుంబ సభ్యులు.

**బోడుప్పల్, సెప్టెంబర్ 24 ( ప్రజాతీర్పు):**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సాయి అనుశ్రీ నగర్లో వినాయక నవరాత్రు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగ నిర్వహించిన లడ్డు వేలం పాటలో తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న గణపతి మహా లడ్డును కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు, ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ లక్ష్మీ వీరమల్లు కుటుంబ సభ్యులకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 10 సంవత్సరాలనుండి కాలనీలో వినాయక ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నామని, వినాయక ఉత్సవాలలో భాగంగా కాలనీ సభ్యులు, కమిటీ సభ్యులు, మహిళా మణులు, ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చన, మహా అన్న ప్రసాద వితరణ, నిర్వహించగా చిన్నారులు తమ అట పాటలతో సందడి చేస్తూ వినాయక నవరాత్రులు విజయవంతం చేశారని, అదేవ దేవుడు వినాయకుని ఆశీస్సులు అందరికి ఉండాలని వేడుకుంటూకమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డి, వీర బాబు, మల్లికార్జున రావు, మధుకర్, కృష్ణయ్య, మీశ్రా, రాకేష్, యాదగిరి, సత్యనారాయణ, గిరి, నర్సింహ రావు, ఋషి గణేష్, సంతోష్, రమిత్, పురేందర్, సురేష్, సమ్మి రెడ్డి, సుదర్శన్, నవీన్ రెడ్డి, రత్నకర్ రెడ్డి, కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చలో సిరిసిల్ల గడ్డ - ఎగరేద్దాం కాంగ్రెస్ జెండా

- 30న సిరిసిల్లలో జరిగే రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 24**



సెప్టెంబర్ 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా నుంచి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. "చలో సిరిసిల్ల గడ్డ కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం" అనే నినాదంతో కరీంనగర్ నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే ఈ బహిరంగ సభను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడ్డపై నిర్వహించనున్న సభకు కరీంనగర్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ ఉత్సాహాన్ని చాటాలని నరసన్న కోరారు. సెప్టెంబర్ 30న కరీంనగర్ నుంచి సిరిసిల్లకు భారీగా తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల గడ్డకు చలో భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం" అని ఆకుల నరసన్న పటేల్ పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు అందుబాటులో వసతి గృహ ఏర్పాటు





- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(ఏ వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 24**

విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం షెడ్యూల్ కులముల సంక్షేమ వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి.పి. ఎ.భాస్కర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్, చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తివారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ షెడ్యూల్ కులముల విద్యార్థుల సంక్షేమం దిశగా 1 కోటి 81 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 1 కోటి 50 లక్షల రూపాయలతో జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, కోటపల్లి మండలంలో సైతం షెడ్యూల్ కులముల వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలోని భూములలో సింగరేణి సంస్థ సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రామకృష్ణాపూర్ సమీప ప్రాంతాల ప్రజల కోసం మందమర్రి మండల కేంద్రంలో 50 పడకలతో ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఆర్.కె. ఓ.సి.లో నూతన గని ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, మండల కేంద్రంలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జర్మనీ భాష నేర్పించి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 70 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు బ్యాగులు, బూట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదాపూర్ శిల్పారామంలో 'గుజరాత్ హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 24 (ప్రజా తీర్పు)**




మాదాపూర్ శిల్పారామంలో గుజరాత్ హస్తకళల ఉత్సవం ప్రారంభం కానుంది.గుజరాత్ ప్రభుత్వ పరిశ్రమలు మరియు ఖనిజాల శాఖకు చెందిన ఇండస్ట్రియల్ ఎక్స్‌టెన్షన్ కాటేజ్ (ఇండెక్స్-సి) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 4, 2026 వరకు "గుజరాత్ హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026" నిర్వహిస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ లో బంధని, పటోలా చీరలు, అజ్రాక్ బ్లాక్ ప్రింట్ చీరలు, అద్దాలతో తయారు చేసిన గృహోపకరణాలు, చెక్క బొమ్మలు, పూసలతో తయారు చేసిన వస్తువులు, డ్రెస్ మెటీరియల్స్ తదితర చేనేత, హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి.హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల కళాభిమానులు ఈ ప్రదర్శనను సందర్శించి గుజరాత్ గొప్ప కళా సంప్రదాయాలను ఆస్వాదించాలని, ఉత్పత్తులను కొనుగోలు చేసి గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

# వరంగల్ విమానాశ్రయం కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ ఆచార్యజయశంకర్ సార్ పేరు పెట్టాలి

## మాజీ విశ్వకర్మ పట్టణ అధ్యక్షులు దేవోజు సదానందం

**నర్సంపేట సెప్టెంబర్ 24 ప్రజా తీర్పు ప్రతినిధి**



తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు . ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ విమానాశ్రయానికి ఒక మంచి పేరు నిర్ణయించండి మీరే అని పత్రికల్లో మీడియాలో రావడం జరిగింది తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు గల్లి నుండి ఢిల్లీ వరకు. పల్లె నుంచి పట్టణం వరకు తెలంగాణ వాదాన్ని తెలంగాణ గలాన్ని తెలంగాణ యాస భాష ప్రతి ఒక్కరికి వివరిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంత నష్టపోతున్నాము ఎంత బాధపడుతున్నాము అని వివరిస్తూ తెలంగాణ కోసం అనునిత్యం పోరాటం చేస్తూ ఢిల్లీకి తన గళాన్ని వినిపించి సాధించిన తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ ప్రొఫెసర్ శ్రీ ఆచార్య జయశంకర్ సార్ కృషి వల్లే వచ్చిందని ప్రతి ఒక్కరికి తెలుసు కావున దయచేసి కాంగ్రెస్ ప్రభుత్వాని కి ఒక్క విన్నపం ప్రొఫెసర్ ఆచార్యజయశంకర్ సార్‌కి గౌరవం దక్కాలి. కావున ఆచార్య జయశంకర్ విమానాశ్రయం నికి పేరు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను మాజీ విశ్వకర్మ పట్టణ అధ్యక్షులు దేవోజు సదానందం



# హైదరాబాద్ లో సరికొత్త లెక్సస్ ఈఎస్ 350h ఆవిష్కరణ

## ప్రారంభ ధర రూ.66.10 లక్షలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 24 (ప్రజా తీర్పు)**

లగ్జరీ కార్ల ప్రియులకు శుభవార్త.. ప్రముఖ లగ్జరీ కార్ల బ్రాండ్ లెక్సస్ ఇండియా లి తన అత్యాధునిక సెడాన్ లిసరికొత్త లెక్సస్ ఈఎస్ 350ష్ణ ను హైదరాబాద్ మార్కెట్లోకి విడుదల చేసింది. నగరంలోని ది వెస్టిన్ హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాండ్ లాంచ్ ఈవెంట్ లో లెక్సస్ ఇండియా జోనల్ హెడ్స్ ఆశిష్ సాన్, మను శర్మ, లెక్సస్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ హర్షవర్ధన్, డైరెక్టర్ నిహారిక లు పాల్గొని కొత్త మోడల్ ను ఆవిష్కరించారు. ధర మరియు ఫీచర్లు: కొత్త లెక్సస్ ఈఎస్ 350ష్ణ ఎక్స్-షోరూం ధర రూ. 66.10 లక్షల నుండి ప్రారంభమవుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ లగ్జరీ సెడాన్ లి2.5 లీటర్ సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్ తో రూపొందించబడింది. మెరుగైన పనితీరు, అత్యధిక ఇంధన సామర్థ్యం, విలాసవంతమైన సౌకర్యం, అత్యాధునిక సాంకేతికత మరియు లెక్సస్ ప్రత్యేకమైన క్రాఫ్ట్ మన్ షిప్ ఈ కారు ప్రత్యేకత.వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా లగ్జరీ ఇంటీరియర్, ప్రీమియం కంఫర్ట్, స్మూత్ డ్రైవింగ్ ఎక్స్ పీరియన్స్ అందించేలా ఈ మోడల్ ను తీర్చిదిద్దారు. అంతేకాకుండా ఈ మోడల్ పూర్తి ఎలక్ట్రిక్ వెర్షన్ లో కూడా అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ వెల్లడించింది. టెస్ట్ డ్రైవ్ మరియు ఇతర వివరాల కోసం జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్ లోని లెక్సస్ హైదరాబాద్ షోరూంను సంప్రదించవచ్చు.

# నీట్ పీజీ ఫలితాలు విడుదల

నీట్-పీజీ 2026 ఫలితాలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ గురువారం విడుదల చేసింది. ఎన్‌బీఈఎమ్ఎస్ అధికారిక వెబ్ సైట్‌లో ఫలితాలు చూసుకోవచ్చని బోర్డు తెలిపింది. అభ్యర్థుల వ్యక్తిగత స్కోర్ కార్డు అక్టోబర్ 1 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని బోర్డు వెల్లడించింది. ఈ సారి క్యాటగిరీల వారీగా అర్హత కటాఫ్ మార్కులను కూడా బోర్డు రిలీజ్ చేసింది. జనరల్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 262 మార్కులు, జనరల్ పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 244 మార్కులు, ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలకు 226 మార్కులు కటాఫ్ గా నిర్ణయించారు.

# పుష్కరాలకు ముందే పనులు పూర్తి..

- 2027 ఫిబ్రవరి 29 లోపు కోటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు
- పుష్కర ఘాట్లు కోటేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 24.**



2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు ముందే పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో పుష్కరాల పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. పుష్కర పనుల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.117 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి పర్యటన సందర్భంగా సుమారు రూ 80 కోట్ల నిధులు కేటాయించాలని కోరగా రూ. 81 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాల ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 10 కోట్లు కేటాయించిందని పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ.16.13 కోట్లతో నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు. శంకుస్థాపన చేసిన ఈ పనులు 2027 ఫిబ్రవరి 29 లో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గోదావరి పుష్కరాలు నాటికి అన్ని పనులు పూర్తిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వం తల్లిదండ్రులు, వయోవృద్ధులు, దివ్యాంగుల వారోత్సవాల పోస్టర్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు.

# బ్యాంకు సేవలను మరింత విస్తృతం చేయాలి : భద్రాద్రి జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మావతి

- ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు వేగవంతం చేసి ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించాలి
- భద్రాద్రి ఐ.డీ.ఓ.సి లో జిల్లా సంప్రదింపుల కమిటీ (డీ.సీ.సీ) , జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీ.ఎల్.ఆర్.సీ) సమావేశం

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) సెప్టెంబర్ 24**



జిల్లాలో బ్యాంకు సేవలను మరింత విస్తృతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి (డీ.ఆర్.ఓ) పద్మావతి ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి త్రైమాసిక జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశం గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించగా జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మావతి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) ఎ.జి.ఎం చిరంజీవి, రీజనల్ మేనేజర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగరాజు, వివిధ వా బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రాధాన్యతా రంగాల రుణాల లక్ష్యాలు, సాధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. 2026 జూన్ 30వ తేదీ నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో రూ.5702.78 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను రూ.1578.08 కోట్లు మంజూరు చేసి 27.67 శాతం నమోదైనట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో రూ.4591.84 కోట్ల లక్ష్యానికి గాను రూ.1148.87 కోట్లు మంజూరు చేసి 25.01 శాతం నమోదైంది. ఇందులో పంట రుణాల కింద రూ.2405.6 కోట్ల లక్ష్యానికి గాను రూ.467.53 కోట్లు (19.44 శాతం), అగ్రి టర్మ్ లోన్స్ కింద రూ.1,479.1 కోట్ల లక్ష్యానికి గాను రూ.508.87 కోట్లు (34.4 శాతం), అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద రూ.44.73 కోట్ల లక్ష్యానికి గాను రూ.0.65 కోట్లు (1.45 శాతం), అనుబంధ వ్యవసాయ కార్యకలాపాల కింద రూ.663.41 కోట్ల లక్ష్యానికి గాను రూ.171.83 కోట్లు (25.9 శాతం) మంజూరు చేసినట్లు వివరించారు. ఈ క్రమంలో ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో రూ.888.98 కోట్ల లక్ష్యానికి గాను రూ.403.1 కోట్లు మంజూరు చేసి 45.34 శాతం నమోదైంది. విద్యా రుణాల కింద రూ.21.4 కోట్ల లక్ష్యానికి గాను రూ.3.44కోట్లు (16.07), గృహ రుణాల కింద రూ.35 కోట్ల లక్ష్యానికి గాను రూ.5.08 కోట్లు (14.51 శాతం) మంజూరు చేసినట్లు తెలిపారు. పీ.ఏం సూర్య ఘర్ పథకంలో రు.7.06 కోట్లు లక్ష్యానికి గాను 6.76 కోట్లు సాధించగా 95.75 శాతం నమోదైందని తెలిపారు.ఇతర విభాగాల్లో రూ.153.5 కోట్ల లక్ష్యానికి గాను రూ.10.82 కోట్లు మంజూరు చేసి 7.05 శాతం నమోదైనట్లు తెలిపారు.జిల్లాలో మూడు పోస్టాఫీస్ లు వేరే పోస్టాఫీస్ లో విలీనం అవుతున్నాయని తెలిపారు.అదేవిధంగా స్ట్రీట్ వెల్డర్లకు గతంలో ఇచ్చిన రుణాలను రు.10 వేలు నుంచి రు.15వేలు పెంచి రుణాలను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు వేగవంతం చేసి ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా పంట రుణాల పంపిణీ లక్ష్య సాధన తక్కువగా ఉన్న బ్యాంకుల అధికారులను కారణాలు డీ.ఆర్.ఓ అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ రుణాలను సకాలంలో పునరుద్ధరించుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని బ్యాంకర్లను ఆదేశించారు.రైతు భరోసా, ఆసరా పింఛన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే నిధులను ఇతర రుణాల బకాయిల పేరుతో నిలుపుదల చేయరాదని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ రంగం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎం.ఎస్.ఎం.ఈ) రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన రైతులు, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన రుణ సహకారం అందించాలని డీ. ఆర్.ఓ కోరారు. జిల్లాలో ఉపాధి, ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా బ్యాంకులు రుణాల పంపిణీలో మరింత చొరవ చూపాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానం, నిరర్థక ఆస్తుల (ఎన్పీఏ) తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్) అమలుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను డీ. ఆర్.ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీ. ఆర్.డీ. ఏ నీలేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి మల్లయ్య, జిల్లా మత్స్యశాఖ కార్యాలయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 3,77,116/-రూపాయలు పలికిన మల్లయ్య నగర్ కాలనీ గణపతి లడ్డు

- వేలంపాటలో లడ్డూను కైవసం చేసుకున్న కే భారతి - చంద్రశేఖర్ దంపతులు.
- ఆనందోత్సాహాల మధ్య ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు.

**బోడుప్పల్, సెప్టెంబర్ 24 ( ప్రజాతీర్పు ):**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధి మల్లయ్య నగర్ కాలనీలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు, కాలనీ కాలనీవాసులు సమిష్టిగా లక్ష్మి గణపతి హోమం, కుంకుమ అర్చనలు, సరస్వతి పూజా, భజన, దేవి పరాయణం, మహా అన్న ప్రసాద వితరణ, సంస్కృతిక నృత్యాలతో నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగా నిర్వహించిన గణపతి లడ్డు వేలం పాటలో కె భారతి-చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు 3,77,116/- రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు కే చంద్రశేఖర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు కాలనీవాసుల సహాయ సహకారాలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా ముగిశాయని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో కాలనీని మరింత అభివృద్ధి చేసుకుంటూ, సమిష్టిగా మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శాంతివనం పార్క్‌ను సందర్శించిన తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ శిక్షణార్థులు

**మేడిపల్లి, సెప్టెంబర్ 24. ( ప్రజాతీర్పు )**

మేడిపల్లి: తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ శిక్షణార్థులు ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని మేడిపల్లి శాంతివనం పార్క్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించి, ఆఫ్రికన్ బాబాబ్‌తో పాటు వివిధ మొక్కల నర్సరీ పెంపకం పద్ధతులపై శిక్షణ పొందారు.అనంతరం చెంగిచెర్ల రిజర్వ్ ఫారెస్ట్‌లోని బాబాబ్ చెట్లను కూడా శిక్షణార్థులు సందర్శించారు. బాబాబ్ చెట్ల సంరక్షణ, పెంపకం, వాటి ప్రత్యేకతలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎఫ్ఆర్ఓ శరత్ చంద్ర రెడ్డి, డి వై ఆర్ ఓ అనిత, ఎఫ్ బి ఓ ప్రీతి పూజ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొని శిక్షణార్థులకు అవసరమైన వివరాలను తెలియజేశారు.




# కరీంనగర్ టవర్ సర్కిల్‌లో వైభవంగా వినాయక నిమజ్జన వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 24**

కరీంనగర్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. విశ్వహిందూ పరిషత్, హిందూ ఉత్సవ సమితి, కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని ప్రసిద్ధ టవర్ సర్కిల్ వద్ద నిర్వహించిన వినాయక నిమజ్జన వేడుకలు కార్యక్రమం ఘనంగా జరిగింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కొలువైన గణనాథుల ప్రతిమలు భారీ శోభాయాత్రల మధ్య టవర్ సర్కిల్ వద్ద ఆయా వినాయకులు పూజలు అందుకుని నిమజ్జనానికి తరలి వెళ్లే వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పాల్గొని మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు సమాజంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చి, హిందూ ఐక్యతను చాటుతాయన్నారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడిని కడసారి దర్శించుకోవడం, మన సనాతన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని తెలిపారు. భక్తులు యువజన సంఘాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు కరీంనగర్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు. టవర్ సర్కిల్ ప్రాంతం "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మార్మోగింది.

# జై బోలో గణేష్ మహారాజ్ కి జై

**నర్సంపేట సెప్టెంబర్ 24 ప్రజా తీర్పు ప్రతినిధి**




నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు లో ఎ×దీ× బ్యాంక్ దగ్గర ఇండియన్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 28వ సారి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా పూర్తి చేసుకున్న సందర్భంగా దాతలకు మరియు పట్టణ ప్రజలకు భక్తులకు హృదయపూర్వక గణపతి నవరాత్రి శుభాకాంక్షలు ఇండియన్స్ యూత్ అసోసియేషన్ మల్లంపల్లి నర్సంపేట.

# గణేష్ నిమజ్జనంలో తీవ్ర విషాదం శోకసముద్రంలో స్నేహితులు

- నిమజ్జన సమయంలో యువకుడు మృతి
- గణేష్ పేరు పెట్టుకున్నందుకు గణేష్ ని నిమజ్జన సమయంలోనే తాను కూడా వెళ్ళిపోయాడు

**(వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్) సెప్టెంబర్ 24**



మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రం గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది యువకుడు మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది, పట్టణ కేంద్రం లో రాత్రి వినాయకుని నిమజ్జన కోసం హల్దీ వాగు కు వినాయకునతీసుకువెళ్లారు, వినాయక నిమజ్జనం ఉదయం 3 గంటల సమయంలో హల్దీ కాలువలో దూకగా కమిండ్ల గణేష్ (35) గల్లంతయ్యారు. ప్రత్యక్ష, సాక్షుల సమాచారంతో చేగుంట పోలీసులకు సమాచారం అందించారు. చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,గజ ఈతగాళ్ల సహాయంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టడంతో సుమారు 15 గంటల తర్వాత శవమై తేలాడు, అన్నా కామిండ్ల స్వామి ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో మాసాయిపేట గ్రామంలో తీవ్రమైన విషాద ఛాయలు ఆలుముకున్నాయి.



# జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 24**

మంచిర్యాల జిల్లా జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ 45 లక్షల టన్నుల బొగ్గు ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నేతలతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా రెండు యూనిట్లు ఉన్న ప్లాంట్లో ప్రస్తుతం ఒక యూనిట్ మాత్రం పని చేస్తుందని బొగ్గు సరఫరా లేకపోవడం వల్లే విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని ఆరోపించారు 2023 లో పుష్కలంగా బొగ్గుల నిల్వలు ఉన్న 2025 లో ఏలా తగ్గాయా అని ప్రశ్నించారు 45 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఏమయ్యాయని నిలదీశారు బొగ్గు సరఫరా పరిస్థితి నిల్వలు విద్యుత్ ఉత్పత్తి ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరగడంతో బొగ్గు సరఫరా పై ఒత్తిడి ఉన్నట్లు అధికారిక వార్త నివేదికలు వెల్లడిస్తున్నారన్నారు ఆగస్టులో సింగరేణి థర్మల్ పవర్ స్టేషన్లకు భారీగా బొగ్గు సరఫరా చేసినట్లు సింగరేణి తెలిపింది నాణ్యత పరిమాణాలలో బొగ్గు సరఫరా లోటు ఉందని టీజీ జన్కో కేంద్రాన్ని అదనపు బొగ్గు కోసం కోరినట్లు నివేదికలు వచ్చాయని తెలిపారు ప్లాంట్ లోకి తమను అనుమతించినప్పటికీ లోపల జరుగుతున్న పరిస్థితులు పూర్తిగా పరిశీలించేందుకు అవకాశం కల్పించలేదని బాల్క సుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్లాంట్లో ఎలాంటి సమస్యలు లేకపోతే పూర్తి వివరాలు ఎందుకు చూపించడం లేదని అధికారులను నిలదీశారు సింగరేణి సమస్తను కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తుందని అన్నారు సింగరేణిలో కేంద్రానికి 49 శాతం వాటా ఉన్న పట్టించుకోవడంలేదని విమర్శించారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో 1000 మెగా వాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి జరిగిందని బాల్క సుమన్ పేర్కొన్నారు ప్రస్తుతం ఉత్పత్తి సుమారు 400 మెగావాట్లకు పరిమిత అయిందని అన్నారు రైతులకు విద్యుత్తు సాగునీరు విత్తనాలు ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు రైతులకు విద్యుత్ అందించకుండా ప్రభుత్వం రైతన్న ఉసురు పోసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి తన గురువు చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగానే నడుస్తున్నాడని ఆరోపించారు ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి బొగ్గు నిల్వలు పరిస్థితులపై ప్రభుత్వం సింగరేణి అధికారులు పూర్తి వాస్తవాలను వెల్లడించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.



# వయోవృద్ధుల దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**ములుగు సెప్టెంబర్ 24 (ప్రజా తీర్పు ప్రతి నిధి )**

ములుగు: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులతో వృద్ధుల ముఖాముఖి కార్యక్రమాలు, నాటి ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు, యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించే జిల్లా స్థాయి వయోవృద్ధుల దినోత్సవానికి వృద్ధులతోపాటు వారిని సంరక్షించే కుటుంబ సభ్యులు సైతం హాజరు కావాలని కోరారు. వృద్ధుల అవసరాలు, సమస్యలను గుర్తించి వారి సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ ప్రేమలత, వయోవృద్ధుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మాలోతు చాంది మృతి కి పలువురి సంతాపం

**కురవి సెప్టెంబర్ 24 ( ప్రజా తీర్పు విలేఖరి)**



కురవి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపా నాయక్ చిన్నమ్మ మాలోత్ చాంది అనారోగ్యంతో బంగారి గూడెంలోని తన నివాసంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్.రామచంద్ర నాయక్ కు తెలిసిన వెంటనే కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ కు ఆదేశాలు పంపిన మేరకు కాంగ్రెస్ నాయకులు మాలోత్ చాంది కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆమె మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డాక్టర్.కరుణాకర్ జ్యోతి నాయక్,గార్లపాటి భరద్వాజ్, బంచ రాయి తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయక్,బంగారిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొని మాలోత్ చాంది చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# విద్యుత్ షాక్ తో యువకుడి మృతి

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 24:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం వినాయక నిమజ్జనం సందర్భంగా విద్యుత్ షాక్ తో ఓ యువకుడు మృతి చెందిన విషాదకర సంఘటన పలువురుని కలచివేసింది. వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారంగా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కొప్పుల రాజశేఖర్ ( 23) బుధవారం రాత్రి వినాయక నిమజ్జనం సంధర్భంగా, స్పీకర్ బాక్స్ లకు ఇచ్చిన కరెంట్ కనెక్షన్ ను తీసివేసే ప్రయత్నం లో భాగంగా ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. మృతిని తల్లి కొప్పుల నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటన స్థలంలో దర్యాప్తు, శవ పంచనామా నిర్వహించి, జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.



# మల్లంపల్లిలో పందుల మృతిపై పశువైద్య అధికారుల పరిశీలన

- మృతిచెందిన పందులకు పోస్టుమార్టం
- నమూనాలు సేకరించి హైదరాబాద్‌కు పంపిన అధికారులు
- ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యుల వెల్లడి
- పశువైద్య అధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేష్

**మల్లంపల్లి సెప్టెంబరు 24 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గ్రామానికి చెందిన గంట చిన్నకు చెందిన పందులు మృతి చెందుతున్నట్లు సమాచారం అందడంతో సెప్టెంబర్ 23న స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేష్,వరంగల్ జిల్లా అనిమల్ డిసీజ్ డయాగ్నస్టిక్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్‌తో కలిసి మృతిచెందిన పందులను పరిశీలించారు.అనంతరం పోస్టుమార్టం నిర్వహించి,పందుల నుంచి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌కు పంపించారు.ప్రస్తుతం అనుమానిస్తున్న వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ముందుజాగ్రత్తగా పందుల పాకను క్రిమిసంహారక మందులతో స్ప్రే చేయాలని గంట చిన్నకు సూచించారు.అనారోగ్యంగా ఉన్న పందులను మిగతా వాటి నుంచి వేరుచేసి,ఇమ్యూనిటీ బూస్టర్‌లు వినియోగించాలని సూచించారు.అలాగే ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఇతర పందుల పెంపకందారుల పందులకు వ్యాక్సినేషన్ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.



# నిండుకుండలా సుందరగిరి చెరువు

## హర్షం వ్యక్తం చేస్తున్న పాలకవర్గం, గ్రామ ప్రజలు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 24 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురు మామిడి మండలంలోని సుందరగిరి గ్రామం ఊర చెరువు మత్తడి పడి, పరవళ్ళు తొక్కుతూ ఉండడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిండుకుండలా ఉన్న చెరువును చూసి సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడం వల్ల గ్రామంలో తాగునీటికి కానీ,సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పంటలు బాగా పండి, రైతులందరూ సుఖసంతోషాలతో, ఆనందంతో వర్ధిల్లాలని కోరుకుంటూ తాము ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డు సభ్యులు , శ్రీమూర్తి శ్రీనివాస్, మంథని ప్రియాంక మహేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందే సంతోష్ కుమార్,మాజీ దేవస్థానం చైర్మన్ గందే సంపత్ కుమార్, పెసరూ శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్, కక్కెర్ల వీరకుమార్, పాలకేంద్రం చైర్మన్ పిట్టల తిరుపతి, కక్కర్ల వెంకట మల్లు, కక్కెర్ల రాములు, వంతడుపుల వెంకటేష్, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# మౌలాలి డివిజన్లోని గణేష్ మండపంలో మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు

**(వినోద్, ప్రజా తీర్పు, మౌలాలి, మల్కాజగిరి) సెప్టెంబర్ 24**

మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్‌గూడలో శ్రీ సంతోషి మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు సందీప్ గౌడ్, బాలసుబ్రమణ్యం, కొండా రెడ్డి, భాస్కర్, సుశాంత్, శివ, భరత్, చింటు, శ్రీనివాస్, అజయ్, ఆశ్రిత్ గౌడ్, రిషి, సామ్రాట్ పాల్గొనగా... స్థానిక నాయకులు బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, వినోద్ యాదవ్, వెంకన్న, చుంకు శ్రీనివాస్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, రఘు యాదవ్, సంపత్ గౌడ్, యూసుఫ్ భాయ్, బాల్ రాజ్ యాదవ్, ఆశా, జాన్ బి, సలీమ్ పాల్గొన్నారు.

# చమురు ధరలు.. పడేశాయ్.. భారీ నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో మళ్లీ విజృంభిస్తున్న ముడి చమురు ధరలు.. మదుపర్లను లాభాల స్వీకరణ దిశగా నడిపించాయి. బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 105.4 డాలర్లకు చేరింది మరి. దీనికితోడు అమెరికా బాండ్లలో పెట్టుబడులపై రాబడులు ఆకర్షణీయంగా ఉండటం, బీమా పంపిణీ విధానంలో ఐఆర్డీఏఐ కొత్త ప్రతిపాదనలతో ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడం, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఇంకా దిగజారడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి.

# రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వినతి.

**హుస్నాబాద్ సెప్టెంబర్ 24 రవీందర్ ప్రజా తీర్పు**



చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామం సర్వే నం.927 మరియు ఇతర సర్వే నంబర్లలోని భూములు సాగుచేసుకొని జీవిస్తున్న రైతులకు భూముల పట్టాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వినతిపత్రం ద్వారా కోరారు.

రేకొండ గ్రామంలో ఖాస్తులో ఉండి సాగుచేసుకొని జీవిస్తున్న రైతుల భూములకు పట్టాలు ఇచ్చి భూ సమస్యలు పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేయాలని హైదారాబాద్ లోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రేకొండ రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ, రేకొండలో కొంత మంది రైతులు వారి కుటుంబాలు సుమారు 60 సంవత్సరాలుగా ఈ భూములను స్వాధీనంలో ఉంచుకొని వినియోగించుకుంటున్నారని,ఈ సుదీర్ఘ కాలంలో వారు తమ శ్రమతో భూములను చదును చేసి, అభివృద్ధి చేసి,సాగుకు అనుకూలంగా మార్చుకొని, వివిధ పంటలను సాగు చేస్తూ వచ్చే ఆదాయమే వారి కుటుంబాల జీవనోపాధికి ప్రధాన ఆధారంగా ఉందని, ఈ భూములు కేవలం ఆస్తి మాత్రమే కాకుండా, అనేక కుటుంబాల జీవనాధారంగా మారాయనీ, తరతరాలుగా వారి కుటుంబాలు ఈ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని మంత్రికి వివరించారు. గతేడాది రెవెన్యూ అధికారుల నివేదికలో మొత్తం 103.03 ఎకరాల భూమి లబ్ధిదారుల అనుభవంలో ఉన్నట్లు తేల్చారని,నివేదికలో సంబంధిత లబ్ధిదారుల ప్రస్తుత స్వాధీనం,అనుభవానికి సంబంధించిన వివరాలు కూడా నమోదు కాబడ్డాయని అన్నారు.

ప్రత్యేకంగా సర్వే నం.927 లో కాలువ నిర్మాణానికి 2.09 ఎకరాల భూమి సేకరణకు నోటిపై చేయబడినట్లు, కాలువ భాగాన్ని మినహాయించిన అనంతరం 2.04 ఎకరాల భూమి నా స్వాధీనంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు నివేదికలో పేర్కొన్నారు.అదేవిధంగా 2.09 ఎకరాల భూమికి సంబంధించి అవార్డు జారీ లేదా పరిహారం చెల్లింపుకు రికార్డు లేదని అధికారులు తెలిపారన్నారు.భూముల కేటాయింపు,అసైన్‌మెంట్ ప్రక్రియను తుది నిర్ణయానికి తీసుకువెళ్లే ముందు,ప్రస్తుత రైతుల దీర్ఘకాలిక స్వాధీనం, సాగు, భూముల అభివృద్ధి, వారి కుటుంబాల జీవనాధారంపై ఆధారపడటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, చట్టాలు,నిబంధనలు మరియు అర్హతా ప్రమాణాలకు లోబడి, నిజమైన ప్రస్తుత సాగుదారులకు సాగుకు అనుకూలమైన భూమిని కేటాయించే,అసైన్ చేయాలని, నామమాత్రమైన మరియు సహేతుకమైన ధరపై భూమిని కేటాయించాలని, సర్వే నం.927కు సంబంధించి కాలువ కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, కాలువ ఆక్రమించిన వాస్తవ విస్తీర్ణం, అవార్డు జారీ, పరిహారం చెల్లింపు రికార్డులు మరియు మిగిలిన సాగుభూమి విస్తీర్ణాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు.ప్రస్తుత సీలింగ్ కేసులను కూడా పునఃపరిశీలించి, అవసరమైతే సంబంధిత డిక్లరెంట్‌కు సంబంధించిన సీలింగ్ కేసును తిరిగి తెరిచి, డిక్లరెంట్ యొక్క వాస్తవ మిగులు భూమి ఎంత ఉందో నిర్ణయించాలని, సీలింగ్ డిక్లరేషన్ దాఖలు చేయడానికి ముందే డిక్లరెంట్ మరియు వారి కుటుంబ సభ్యులు కోర్టు డిక్రీలు, రిజిస్టర్డ్ అమ్మకపు దస్తావేజులు, సదాబైనామాలు మరియు ఇతర చట్టబద్ధమైన లావాదేవీల ద్వారా విక్రయించిన లేదా బదలాయించిన భూములను, పొరపాటున సీలింగ్ డిక్లరేషన్‌లో చేర్చినట్లయితే, వాటిని పరిశీలించి, చట్టపరంగా విక్రయించబడిన లేదా బదలాయించబడిన భూములను మినహాయించి, డిక్లరెంట్‌కు వాస్తవంగా ఉన్న మిగులు భూమిని తిరిగి నిర్ణయించాలని,దీర్ఘకాలంగా సాగు చేసుకొని జీవిస్తున్న రైతులకు ఆ భూములను నామమాత్రపు రేటుకు కేటాయించి,అసైన్ చేసే విధంగా తగిన ఆదేశాలు జారీ చేసి, వారికి పట్టాలు ఇచ్చేందుకు సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని చాడ వెంకటరెడ్డి మంత్రిని కోరారు.మంత్రిని కలిసిన వారిలో రైతులు చాడ శ్రీధర్ రెడ్డి,పరిపాటి వెంకటరెడ్డి, బావు రవీందర్,సుధాకర్,రాగులు సంపత్ రెడ్డి,మిరియాల కనకారెడ్డి, చాడ సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

- ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్
- ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మొక్కలు నాటిన విద్యార్థులు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 24 రవీందర్ ప్రజాతీర్పు**

విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని కూడా అలవర్చుకోవాలని హుస్నాబాద్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్ అన్నారు.గురువారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థి లోకాన్ని నిరాశ నిస్పృహాలకు లోను కాకుండా,అనవసరమైన ఆవేశాలకు పోకుండా,హింస మార్గం వైపు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడానికి,విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడానికి 1969లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భవించిందని పేర్కొన్నారు.విద్యార్థి దశలోనే సేవాభావాన్ని అలవర్చుకోవడం ఎంతో ఉత్తమమని పేర్కొన్నారు. నా కోసం కాదు- మీకోసం అనే ధ్యేయ వాక్యం మార్గదర్శకం అని పేర్కొన్నారు.దేశం కోసం,సమాజం కోసం,మన గ్రామం కోసం,మన కళాశాల కోసం చేయగలిగినంత సేవాభావం ప్రతి వాలంటీరులో ఉండాలని వాలంటీర్లకు పిలుపునిచ్చారు.పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.పచ్చదనం భవిష్యతరాలకు మనం ఇచ్చే బహుమతి అని ఒక మొక్కను నాటడం అంటే భవిష్యత్ తరాలకు ఒక ప్రాణవాయువును అందించడం అన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని తన బాధ్యతగా తీసుకొని పెంచితే ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం యొక్క నిజమైన స్ఫూర్తి నెరవేరుతుందని అన్నారు.కళాశాల నుండి బయటకు వెళ్లిన తర్వాత కూడా సమాజానికి నేను ఏమి చేయగలను అనే ఆలోచన ప్రతి విద్యార్థిలో ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రణధీర్ కుమార్ మాట్లాడుతూ, హృదయంలో సేవాభావం ఉంటే సమాజంలో మార్పు వస్తుందన్నారు.అనంతరం విద్యార్థులు,వాలంటీర్లు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం-పరిశుభ్రత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్ఎస్ రాజు,సుధగోని సత్యనారాయణ,వి సదాశివ్,బి ఎల్లయ్య, బి వాల్య,ఎస్ వెంకట ముత్యం,సిహెచ్ విద్యాసాగర్,పి. చంద్రమోహన్,సిహెచ్ రాజిరెడ్డి,ఎస్ అశోక్,ఎం వెంకటేష్,ఎ మమత, గ్రంథ పాలకులు ఆర్ వాసవి, వెంకటసాయి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



# భారీ వర్షంలోనూ విధుల్లో సూర్యాపేట జిల్లా పోలీసులు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 24**

అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ గణేష్ నిమజ్జనాల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు సూర్యాపేట జిల్లా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. గణేష్ శోభాయాత్రలు, నిమజ్జనాల సందర్భంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోలీసు సిబ్బంది రహదారులపై బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తున్నారు.లి నిమజ్జనానికి వచ్చే భక్తులు, శోభాయాత్రలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపడుతున్నారు. భారీ వర్షంలోనూ విధులకు హాజరై ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న సూర్యాపేట జిల్లా పోలీసుల సేవాభావం అభినందనీయం. వర్షం కురిసినా... విధుల్లో మాత్రం విరామం లేదు.

# కాకతీయ నగర్ కాలనీ గణేష్ మహారాజ్ కి ఘనమైన పూజలు

**మేడిపల్లి, సెప్టెంబర్ 24. ( ప్రజాతీర్పు )**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,రోడ్ నెంబర్ 2 లో గణేష్ నవరాత్రుల సందర్భంగా 11వ రోజు పూజా కార్యక్రమంలో మేడిపల్లి 9వ డివిజన్ బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల బాలరాజు పారిజాత దంపతులు గణపయ్యకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి శంకర్ రెడ్డి మరియు 9వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు వరికల శ్రీనివాస్ జి , శ్రీరామోజు శంకర్ చారి, రాజు, మార్వెల్ అవెన్యూ అపార్ట్మెంట్ అధ్యక్షులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి దొంతి నాగిరెడ్డి, రాజీడీ శ్రీనివాస్ రెడ్డి, జోగిని జహంగీర్,మల్లేష్ నాయక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

## విజేతలకు సర్టిఫికెట్ల పంపిణీ

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పుకరీంనగర్) సెప్టెంబరు 24**



వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సమాజ సేవలో విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సమాజంలోని వివిధ వర్గాలతో మమేకమై ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకోవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు, వాలంటీర్లు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవలో ముందుండాలని అన్నారు. రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, పారిశుధ్య కార్యక్రమాలు, మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, సామాజిక అవగాహన కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమన్వయంతో పనిచేసే నైపుణ్యం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలు, సేవా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. విజేతలకు సర్టిఫికెట్లు అందించడం ద్వారా వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్, ఏసీవో బండి సంపత్ కుమార్, ఏవో బండి శ్రవణ్ కుమార్, డాక్టర్ అలీ ఖాన్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు ధనపురి సాగర్, భైరం మహేష్, నాంపల్లి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావాన్ని మరింత పెంపొందించేలా సాగాయి. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు నిరంతరం భాగస్వాములు కావాలని కళాశాల నిర్వాహకులు ఆకాంక్షించారు.

# ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ కుమార్ గుప్తా

**పటాన్ చేరు, సెప్టెంబరు 24 ప్రజాతీర్పు ప్రతినిధి**



ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాలిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయాలని న్యూఢిల్లీలోని సీఐఎస్ఆర్-జాతీయ భౌతిక శాస్త్ర ప్రయోగశాల శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ కుమార్ గుప్తా అన్నారు. శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించుకోవాలని, లక్ష్యాలను పట్టుదలతో సాధించాలని, భారతదేశ సాంకేతిక స్వావలంబనను బలోపేతం చేయగల స్వదేశీ సాంకేతికతల అభివృద్ధికి దోహదపడాలని విద్యార్థులను ప్రోత్సహించారు. హైదరా బాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ కోసం కొత్తగా అభివృద్ధి చెందుతున్న నానో/క్వాంటం పదార్థాల రూపకల్పన, ఆవిష్కరణ, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సెమీకండక్టర్, క్వాంటం సాంకేతికతల కేంద్రం సహకారంతో, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. డాక్టర్ గుప్తా విద్యార్థులకు నానోపదార్థాలు, అభివృద్ధి చెందుతున్న టుడీ (ద్విమితీయ) పదార్థాలు, క్వాంటం పదార్థాలను ప్రాథమికంగా పరిచయం చేస్తూ, వాటి పరిమాణంపై ఆధారపడిన లక్షణాలు, సంభావ్య అనువర్తనాలను వివరించారు. క్వాంటం పదార్థాల పరిశోధన పరిణామ క్రమాన్ని ఆయన వివరిస్తూ, నానో/క్వాంటం సాంకేతికతలలోని పురోగతులు ఆరోగ్య సంరక్షణ, బయోమెడికల్ ఇమేజింగ్, ఫార్మాస్యూటికల్స్, కమ్యూనికేషన్స్, ప్రజాభద్రత, నకిలీ నిరోధక సాంకేతికతలకు ఎలా దోహదపడతాయో వివరించారు. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంతరెడ్డి ముడిమాల, అతిథికి స్వాగతం పలికి, విద్యార్థులకు ఆయనను పరిచయం చేసి, సత్కరించారు. ఈఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ శాంతను సాహా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు

### గీతంలో పరిశ్రమ-ఆధారిత అభ్యాసం

డేటా సైన్స్ ఆచరణాత్మక శిక్షణపై రెండు రోజుల కార్యశాల ప్రారంభశీ హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం, డేటా సైన్స్ ఆచరణాత్మకంగా వినియోగించడంపై దృష్టి సారించి, విద్యార్థులకు పరిశ్రమ-ఆధారిత అభ్యాస అనుభవాన్ని అందించేందుకు గాను 'డేటా సైన్స్: ఆచరణాత్మక శిక్షణ' పేరిట రెండు రోజుల కార్యశాలకు గురువారం శ్రీకారం చుట్టింది. డేటా సైన్స్ సాధనాలు, డేటా విశ్లేషణ, ప్రీప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, టాబ్లో ఉపయోగించి డేటా విజువలైజేషన్, వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, పరిశ్రమ అనువర్తనాలపై ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా, విద్యాపరమైన అభ్యాసానికి, పరిశ్రమ పద్ధతులకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేలా ఈ కార్యశాలను రూపొందించారు. హబ్ల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు, ఏజిస్ సాఫ్ట్ టెక్ యొక్క టెక్ లీడ్, టాబ్లో రాయబారి దేవాంశు తాయల్ ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించి, ఆచరణాత్మక సెషన్లు, పరిశ్రమ-కేంద్రీకృత అంతర్దృష్టుల ద్వారా విద్యార్థులను నిమగ్నం చేశారు. బి.టెక్. మూడవ, నాల్గవ ఏడాది, ఎం.టెక్. విద్యార్థులు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొంటూ, డేటాను అర్థవంతమైన అంతర్దృష్టులుగా, ప్రభావంగా మారుస్తూ, నేర్చుకోవడానికి, అన్వేషించడానికి, విశ్లేషించడానికి, దృశ్యమానం చేయడానికి, ఆవిష్కరించడానికి ఒక అవకాశాన్ని పొందారు. సీఎస్ఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మహబూబ్ షేక్ బాషా ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించారు. కార్యక్రమ నిర్వాహకురాలు ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్, ప్రధాన శిక్షకుడిని ఆహ్వానించి, విద్యార్థులకు పరిచయం చేశారు. జ్యోతి బంకపల్లి, డాక్టర్ యు. శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.



# డీజే సౌండ్స్ నిర్వాహకులపై చర్యలేవి? కాగితాలకే పరిమితమా?

- శాశ్వత చర్యలు శూన్యం, పోలీసుల ఆదేశాలు బేఖాతరు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 24 రవీందర్ ప్రజా తీర్పు**

గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్స్ వినియోగించరాదని కరీంనగర్ జిల్లా సీపీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు అధికారులు స్పష్టంగా చెప్పిన విషయం విధితమే. డీజే సౌండ్స్ వినియోగిస్తున్న 14 మంది నిర్వాహకులను ముందస్తుగా తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. కానీ అవి కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిమజ్జన సమయంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో డీజే నిర్వాహకులు మితిమీరిన సౌండ్ పెట్టడంతో ఆయా గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నవారు గాని, చిన్న పిల్లలు ఇబ్బంది పడుతూ ఉండాల్సి వచ్చిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇలాంటి డీజే శబ్దాలకు గర్భిణులు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని, బైండోవర్ ను అతిక్రమించిన వారిపై పోలీసులు చర్యలు చేపడతారా? లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తారా? అని మండల ప్రజలు అనుకోవడం గమనార్హం. మరోవైపు డీజే సౌండ్స్ విషయంలో పోలీసుల ఆదేశాలు బేఖాతరు చేశారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. మరి దీనిపై పోలీసు అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



# వృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవాలి

- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15శాతం కోత తప్పదు
- జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు
- వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్,**

**ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 24**

సమాజానికి, కుటుంబానికి మార్గదర్శకులైన వయోవృద్ధులను గౌరవించి, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారం రోజుల పాటు నిర్వహించే వయోవృద్ధుల వారోత్సవాల గోడ పత్రికను గురువారం కలెక్టరేట్‌లోని వీసీ ఛాంబర్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపకుండా, ఇంట్లోనే ఉంచుకొని ప్రేమగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు హితవు పలికారు. వృద్ధుల రక్షణ, ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ చట్టం గురించి వివరించారు. తల్లిదండ్రులను సరిగా చూసుకోకుండా నిర్లక్ష్యం చేసే పిల్లల స్థూల వేతనం నుంచి నేరుగా 15 శాతం లేదా గరిష్టంగా రూ.10 వేల వరకు కట్ చేసి, తల్లిదండ్రుల ఖాతాకు జమ చేసేలా కఠిన నిబంధనలు ఉన్నాయని స్పష్టం చేశారు. వృద్ధుల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, చట్టప్రకారం న్యాయం చేస్తున్నామన్నారు. సీనియర్ సిటిజన్లకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కేటాయించిన ఉచిత టోల్‌ఫ్రీ నంబర్ 14567 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

### వారం రోజుల పాటు కార్యక్రమాలు

సెప్టెంబర్ 24: వృద్ధుల శ్రేయస్సు, సాధికారత వారోత్సవాల ప్రారంభం, పోస్టర్ల ఆవిష్కరణ. సెప్టెంబర్ 25: వృద్ధుల ఆరోగ్య, సంరక్షణ దినోత్సవం వృద్ధాశ్రమాలలో వినోద కార్యక్రమాలు, ఇండోర్ ఆటలు. సెప్టెంబర్ 26: వృద్ధాశ్రమాల సామర్థ్య పెంపు -- సిబ్బందికి కనీస ప్రమాణాలు, సంరక్షణపై శిక్షణ మరియు తనిఖీలు. సెప్టెంబర్ 28: సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత -- వృద్ధులపై వేధింపులు, మోసాలు, దోపిడీల నివారణపై అవగాహన. సెప్టెంబర్ 29: తరాల మధ్య అనుబంధం -- పాఠశాలల్లో విద్యార్థులు, వారి తాతా-బామ్మలతో కలిసి ఆత్మీయ కలయికలు. సెప్టెంబర్ 30: యాక్టివ్ ఏజింగ్, వెల్‌నెస్ మరియు ఇంటర్-జనరేషనల్ వాకథాన్. అక్టోబర్ 01: జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహణ. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు సీతారామయ్య, జి.విద్యాసాగర్, ఎస్డీ హమీద్ ఖాన్, ఇరిగే కోటేశ్వరి, గజ్జల కృష్ణారెడ్డి, వినోద్ కుమార్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# తొలి వన్డేలో సఫారీల గెలుపు

దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా ఓటమితో ఆరంభించింది. డర్బన్ వేదికగా ఇరుజట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య సఫారీ జట్టు.. 67 పరుగుల తేడాతో కంగారూలను ఓడించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 297/8 స్కోరు చేసింది. మాథ్యూ బ్రీట్జ్కే (112) శతకంతో రెచ్చిపోగా ఆఖర్లో మార్కో యాన్సెన్ (75) మెరుపులు మెరిపించాడు. ఛేదనలో ఆసీస్ 41.2 ఓవర్లకు 230 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (60), మాథ్యూ రెన్‌షా (44) పోరాడారు.

# హసరంగ మళ్లీ దూరం.. వన్డే సిరీస్‌లో శ్రీలంక నిలబడేనా..!

ఇంగ్లండ్ పర్యటనలో తేలిపోతున్న శ్రీలంకు మరో షాక్. అసలే.. టీ20 సిరీస్‌లో వైట్‌వాష్‌కు లోనైన బాధ నుంచి తేరుకోకముందే.. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ (ఔఅఅఅబ ఌఘఖతీఅఫ్ఘు) వన్డేలకు దూరమయ్యాడు. మూడు వన్డేల సిరీస్‌కు ముందే కారణంగా ఈ సీనియర్ ఆల్‌రౌండర్ స్వదేశానికి రానున్నాడు. ఈ విషయాన్ని గురువారం లంక క్రికెట్ వెల్లడించింది. శ్రీలంక స్పిన్ అస్త్రంగా పేరొందిన వనిందు హసరంగ మరో ద్వైపాక్షిక సిరీస్‌కు దూరమయ్యాడు. ఇటీవల కాలంలో తరచూ గాయాలతో జట్టుకు దూరమవుతున్న ఈ మిస్టరీ బౌలర్ .. ఈసారి కూడా రిహాబిలిటేషన్‌లో ఉండనున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో తొలి వన్డేకు ముందు నెట్స్‌లో హసరంగ ఇబ్బందిపడడమే అందుకు కారణం. బౌలింగ్ చేస్తుండగా.. వెన్ను కింది భాగంలో నొప్పి మొదలైంది. దాంతో అతడు తొలి వన్డే ఆడలేదు. అనంతరం పరీక్షలు నిర్వహించగా.. వైద్యులు విశ్రాంతి సూచించారు. దాంతో.. వన్డే సిరీస్ మొత్తం హసరంగ అందుబాటులో ఉండడని లంక క్రికెట్ తెలిపింది.




# ఆసీస్ లక్ష్యం 363

పుదుచ్చేరి : భారత్, ఆస్ట్రేలియా-ఏ జట్ల మధ్య జరుగుతున్న అనధికారిక తొలి టెస్టులో భారత-ఏ జట్టు ప్రత్యర్థి ఎదుట 363 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యాన్ని దక్కించుకున్న భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 199కే ఆలౌట్ అయింది. కెప్టెన్ దేవ్‌దత్ పడిక్కల్ (59), కుశాగ్ర (46 నాటౌట్) ఆదుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌కు వచ్చిన ఆస్ట్రేలియా-ఏ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది.

# భారత జట్లకు డ్రా



చెస్ ఒలింపియాడ్‌లో భారత జట్లు తొలి డ్రా ఎదుర్కొన్నాయి. గురువారం జరిగిన ఎనిమిదో రౌండ్‌లో పురుషుల, మహిళల జట్ల మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఓపెన్ సెక్షన్‌లో అబ్బాయిలు 2-2తో అజర్‌బైజాన్‌తో సమంగా నిలిచారు. అర్జున్, ప్రజ్ఞానంద, గుకేశ్, విదిత్ నలుగురి గేమ్స్ డ్రాగా ముగిశాయి. అమ్మాయిల జట్టుకు యువ క్రీడాకారిణి సవిత శ్రీ ఓటమి తప్పించింది. నాలుగో బోర్డులో ఆడిన సవిత.. ఎల్నాజ్‌కు చెక్ పెట్టడంతో కజకిస్థాన్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నారు. ఈ టోర్నీలో సవితకు ఇది ఏడో విజయం కావడం విశేషం.



# చిట్టి గౌనులో గ్లామర్ అరాచకం.. ఎవరో గుర్తుపట్టారా.. ?

బుల్లితెరపై తన నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో విశేషమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్న నటి తేజస్విని గౌడ. ప్రముఖ బుల్లితెర నటుడు, బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి భార్యగా కూడా ఆమె తెలుగు ప్రేక్షకులకు బాగా సుపరిచితురాలు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే తేజస్విని, తన లేటెస్ట్ ఫొటోషూట్‌లు, పర్సనల్ లైఫ్ విశేషాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలోనే తేజస్విని ఇటీవల పర్పుల్ కలర్ మోడర్న్ గౌనులో చేసిన ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సంప్రదాయ చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించే ఈ చిన్నది, ఈ రకమైన వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో చాలా క్యూట్‌గా, గ్లామరస్‌గా దర్శనమిచ్చింది. లూజ్ హెయిర్, సింపుల్ మేకప్, ఆకట్టుకునే నవ్వుతో ఇచ్చిన భంగిమలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



# భావోద్వేగాల సమ్మేళనంగా సిగ్మా

'ఇందులో రేడియో జాకీలా కనిపిస్తా. మంచి ఎమోషనల్ క్యారెక్టర్ నాది. అన్ని రకాల ఎమోషన్స్‌నీ ఇందులో ప్రజెంట్ చేశాను. మంచి యాక్షన్ అడ్వెంచర్ కామెడీ సినిమా ఇది. ఫ్యామిలీతో కలిసి హాయిగా చూడొచ్చు' అని ఫరియా అబ్దుల్లా అన్నారు. సందీప్‌కిషన్ కథానాయకుడిగా జేసన్ సంజయ్ దర్శకత్వంలో రూపొందిన 'సిగ్మా' చిత్రంలో ఫరియా కథానాయిక. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈచిత్రం అక్టోబర్ 2న విడుదల కానున్నది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఫరియా అబ్దుల్లా విలేకరులతో మాట్లాడారు. 'సందీప్‌కిషన్, నేనూ కలిసి ఎప్పట్నుంచో ఓ సినిమా చేయాలనుకుంటున్నాం. ఫైనల్‌గా సిగ్మాతో కుదిరింది.

# రోషిబినా తీన్‌మార్.. వుషులో రజతం గెలిచిన మణిపూర్ అమ్మాయి



ఆసియా క్రీడల్లో శతక పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగిన భారత్ స్వర్ణాల వేటలో వెనుకంజలో ఉన్నా.. వెండి వెలుగులతో సత్తా చాటుతోంది. రోషిబినా దేవి రజతం గెలిచి వరుసగా మూడో ఎడిషన్‌లో పతకం సాధించిన భారత తొలి వుషు ప్లేయర్‌గా రికార్డు సృష్టించగా.. అథ్లెటిక్స్ 4ఀ400 మీటర్ల మిక్స్‌డ్ రిలే జట్టు కూడా వెండి పతకంతో మెరిసింది. లాంగ్ డిస్టెన్స్ రన్నర్ సీమా కుమారి, షూటింగ్ మిక్స్‌డ్ స్కీట్ జట్టు, రోయింగ్ ద్వయం సత్నామ్ సింగ్-సల్మాన్ ఖాన్ కంచు మోత మోగించగా.. పిస్టల్ షూటర్లు మరోసారి తేలిపోయారు. భారత్ నెగ్గిన మొత్తం పతకాల సంఖ్య 17కు చేరినా అందులో పసిడి ఒక్కటే ఉండటం గమనార్హం!

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020